www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 268 సోమవారం, జూన్ 09, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
98663 30400

## తెలంగాణ కేబినెట్‌లోకి
# ముగ్గురు మంత్రులు..
## - రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం పూర్తి



/హైదరాబాద్,జూన్8:తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై 17 నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడిం ది. కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆదివారం నాడు జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ప్రస్తుత మంత్రివర్గంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో ఇవాళ ముగ్గురిని భర్తీ చేశారు. మార్పు చేర్పులతో ఐదు బెర్తులు పూరించాలని తొలుత భావించినా, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో ఇప్పుడు ముగ్గురి పేర్లకు ఆమోదం లభించినట్లు తెలిసింది.

### ఉత్కంఠత తర్వాత వివేక్‌కు చోటు!

మంత్రివర్గ విస్తరణలో మొదట్నుంచి జి.వివేక్ వెంకటస్వామి పేరు వినిపిస్తూనే ఉంది. అయితే శనివారం ఉదయం అనూహ్యంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. వివేక్ కుటుంబం నుంచి ఇప్పటికే ముగ్గురికి పదవులు ఇవ్వడంతో మళ్లీ వారికే ఇస్తే ప్రజల్లోకి ప్రతికూల సంకేతాలు వెళ్తాయని పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్

మిగతావి 2లో



## దేశంలో కరోనా పంజా..!
### - 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

న్యూఢిల్లీ,జూన్8:దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో

మిగతావి 2లో

## మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి
# కేసీఆర్ నివాళులు..
### - ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత



/హైదరాబాద్,జూన్8:సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్సల్యనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం

మిగతావి 2లో



### తమిళంలో మాట్లాడలేకపోయానంటూ
## క్షమాపణలు చెప్పిన అమిత్ షా..!

న్యూఢిల్లీ,జూన్8:వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించబోతున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. మధురైలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏఐఏడీఎంకే కలిసి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని జోష్యం చెప్పారు.

మిగతావి 2లో

## ఇంతమంది గవర్నర్లను ఒకే వేదికపై
# చూడటం అరుదు: రేవంత్ రెడ్డి



/హైదరాబాద్,జూన్8: తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ స్కూల్ లో చదివానని.. కాలేజీ ఎపి సిఎం చంద్రబాబు నాయుడు దగ్గర చేశానని తెలిపారు. ఉద్యోగం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లో 'ప్రజల కథే నా ఆత్మకథ' బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రజలతో అనుబంధాన్ని ఆత్మకథ పుస్తకం లో దత్తాత్రేయ పంచుకున్నారని చెప్పారు. పదవు లున్నా లేకున్నా వాజ్ పేయిరీ, దత్తాత్రేయకు గౌరవం తగ్గలేదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. దత్తాత్రేయ ఏ రోజు ప్రజలతో సంబంధాలు కోల్పోలేదని, ఇంతమంది గవర్నర్లను ఒకే వేదికపై చూడటం అరుదని అన్నారు. పేదలకు కష్టాలుంటే గుర్తేచ్చే నేతలు పిజెఆర్, దత్తాత్రేయ అని తెలియజేశారు. గౌలిగూడ గల్లీ నుంచి హరియాణా గవర్నర్ గా దత్తాత్రేయ ఎదిగారని ప్రశంసించారు. దత్తాత్రేయ, బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు



### తెలంగాణలో మూడురోజులు
## మోస్తరు వర్షాలు..

/హైదరాబాద్,జూన్8:తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు

మిగతావి 2లో

## దత్తాత్రేయుది పేరుకు
# హిందుత్వం
### - మతం భారతీయం: చంద్రబాబు



హైదరాబాద్,జూన్8:హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయది పేరుకు హిందుత్వం మతం భారతీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ అని అభివర్ణించారుదత్తాత్రేయ కోరుకున్నది జనహితం ఆయనది లౌకికవాద మని కొనియాడారు. లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్‌గా నిలిచారని సీఎం ప్ర శంసించారు. హైదరాబాద్‌లోని

మిగతావి 2లో

## నేడు కాళేశ్వరం
## కమిషన్ ముందుకు
## మాజీ మంత్రి హరీష్‌రావు



వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు..
### - అమెరికా నుంచి
### హైదరాబాద్‌కు ప్రభాకర్ రావు



వివరాలు 2లో

## మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి కేసీఆర్ నివాళులు..

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న మాగంటి గోపీనాథ్ ఆదివారం ఉదయం 5.45 గంటల కు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.

## తెలంగాణలో మూడురోజులు మోస్తరు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

పడుతాయని చెప్పింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూ బాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరా బాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయ ణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గం టల్లో మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, వనపర్తి, జోగులాంబ, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్,జూన్8: మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సోమవారం నాడు



కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు హాజరై వాగ్మూలం ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణాలపై కమిషన్ గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, హరీష్ రావులతో పాటు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. 5న మాజీ సిఎం కెసిఆర్ హాజరుకావాల్సి ఉండగా, వాయిదాను కోరుతూ తాను ఈనెల 11వ తేదీన కమిషన్ ముందు హాజరవుతారని కమిషన్‌కు తెలియజేశారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రి, ప్రస్తుత బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఈనెల 6వ తేదీన కమిషన్ ముందు హాజరయ్యారు. జస్టిస్ పి.సి ఘోష్ అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానాలు ఇచ్చారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు ఈటల రాజేందర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. ఆతర్వాత తాను క్రాస్ ఎగ్జామినల్ లో ఇచ్చిన వాగ్మూలాన్ని ధృవీకరిస్తూ నోట్స్‌పై సంతకాలు చేసి వెళ్ళిపోయారు. 11 బుధవారం నాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జస్టిస్ పిసి ఘోష్ విచారణకు హాజరుకానున్నారు.

## చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో విషాదం

/హైదరాబాద్,జూన్8: ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆస్తమా బాధితులు ఈ మందు కోసం వచ్చారు. అయితే ఈ చేప ముందు పంపిణీ కార్యక్రమంలో విషాదం చోటు చేసుకుంది.

## తెలంగాణ కేబినెట్‌లోకి ముగ్గురు మంత్రులు..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరం వ్యక్తంచేసినట్టు తెలిసింది. దీంతో గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. తనకు అవకాశం ఇవ్వకుంటే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని వివేక్ హెచ్చరించినట్టు తెలిసింది. మీడియాతోపాటు ఆర్థికంగా బలంగా ఉన్న ఆయన కుటుంబాన్ని వదులుకోవడం ఇష్టంలేని అధిష్ఠానం మధ్యేమార్గంగా వివేక్‌కు స్పీకర్ పదవి ఆఫర్ చేసినట్టు సమాచారం. అయితే, తనకు మంత్రి పదవి తప్ప మరేమీ వద్దని ఆయన కరాఖండిగా చెప్పినట్టు తెలిసింది. దీంతో ఆయనే మంత్రి పదవిని ఖరారు చేశారు.

### బీసీ కోటాలో వాకిటి.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్

బీసీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉన్న నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. అసలైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనర్సింహ మంత్రివర్గంలో ఉన్నారు. మాదిగ ఎమ్మెల్యేలంతా శనివారం మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌తోనూ మాట్లాడినట్టు తెలిసింది. నాలుగో బెర్తు నింపితే కచ్చితంగా మాదిగలకు అవకాశం ఇస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు.

## దేశంలో కరోనా పంజా..!

(మొదటి పేజీ తరువాయి)

822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు. వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షణాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

## తమిళంలో మాట్లాడలేకపోయానంటూ క్షమాపణలు చెప్పిన అమిత్ షా..!

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడుతుందన్నారు. తమిళనాడు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని.. బీజేపీ కార్యకర్తలు పార్టీని గెలిపించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని షా పేర్కొన్నారు. అమిత్ షా డీఎంకేను ఓడించలేరని ఎంకే స్టాలిన్ అంటున్నారని.. ఆయన చెప్పింది నిజమేనని.. ఆయనను తాను ఓడించలేనని.. తమిళ ప్రజలు ఓడిస్తారన్నారు. ఈ సందర్భంగా రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలపై కేంద్ర హోంమంత్రి సమీక్షించారు. రాష్ట్ర నాయకులతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తమిళనాడు ప్రజలు డీఎంకే ప్రభుత్వ అవినీతితో విసిగిపోయారని.. బీజేపీ కార్యకర్తలు ప్రతి వీధి, పరిసరాలు, ఇంటింటికి చేరుకుని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తారని ఎక్స్‌పోస్ట్‌లో పేర్కొన్నారు. గత పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు రూ.6.80లక్షల కోట్లు ఇచ్చిందని షా పేర్కొన్నారు. అయినా రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందని స్టాలిన్ అడుగుతున్నారన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారో లేదో చెప్పాలని స్టాలిన్‌ను డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణానికి సమానమైన డబ్బుతో తమిళనాడులోని ప్రతి పాఠశాలలో కనీసం రెండు తరగతి గదులు నిర్మించి ఉండవచ్చన్నారు. ఇదిలా ఉండగా.. అమిత్ షా అంతకు ముందు మీనాక్షి అమ్మవారి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి షా మాట్లాడుతూ.. తమిళంలో మాట్లాడలేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. భారతదేశంలోని గొప్ప భాషల్లో ఒకటైన తమిళంలో తాను మాట్లాడలేనని.. అందుకు పార్టీ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు.

## గోదావరిలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలు వెలికితీత

- తల్లిదండ్రులకు అప్పగింత
- ఒకే చోట ముగ్గురి అంత్యక్రియలు

మహదేవపూర్,జూన్8: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ గోదావరి నదిలో శనివారం సాయంత్రం గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలను ఆదివారం వెలికితీశారు. శనివారం రాత్రి వరకు సింగరేణి ఎన్‌డిఆర్‌ఎఫ్, స్థానిక జాలర్లు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో.. ఆదివారం ఉదయం మళ్లీ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ రహమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాలించారు. మధ్యాహ్నం లోపు ఆరుగురి మృతదేహాలను వెలికి తీశారు. మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాక మృతదేహాలను సీఐ రామచంద్రరావు, ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. మృతులు పట్టి మధుసూదన్, శివమనోజ్, తొగరి అక్షిత్, కర్నాల సాగర్ అంబటిపెల్లికి చెందిన వారు. మిగతా ఇద్దరు మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన పాండు అలియాస్ రామ్‌చరణ్, స్తంభంపెల్లికి చెందిన రాహుల్. అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి కుమారులు ఇద్దరు మధుసూదన్, శివమనోజ్, అతని చెల్లి కుమారుడు రక్షిత్ మృతదేహాలకు ఒకేచోట అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు. పెండ్లికి వెళ్లి..మృతిచెందిన వారంతా విద్యార్థులు. బంధువుల పెండ్లికి హాజరయ్యారు. ఆ తర్వాత మేడిగడ్డ గోదావరి నదిలోకి స్నానానికి వెళ్లారు. వీరందరినీ పట్టి వెంకటస్వామినే ఆటోలో తీసుకెళ్లాడు. గోదావరి నది లోతులోకి వెళ్లి స్నానం చేస్తుండగా తనకళ్ల ఎదుట ఇద్దరు కొడుకులతోపాటు చెల్లి కొడుకు, మరో ముగ్గురు గోదావరిలో మునిగి గల్లంతు కావడాన్ని చూసిన వెంకటస్వామి గుండెలు బాదుకున్నాడు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

- అమెరికా నుంచి హైదరాబాద్ కు ప్రభాకర్ రావు



హైదరాబాద్,జూన్8: తెలంగాణ సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో ప్రదాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. ఎట్టకేలకు అమెరికా నుంచి హైదారాబాద్ కు వస్తున్నాడు. రెండు రోజుల క్రితమే ప్రభాకర్ రావుకు ఇండియన్ ఎంబసీ ట్రావెల్ పర్మిట్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. సోమవారం సిట్ ఎదుట విచారణకు ప్రభాకర్ రావు హాజరుకానున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి కావడంతో ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయాడు. అప్పటినుంచి తిరిగి ఇండియాకు రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు తీవ్రంగా శ్రమించారు. కేంద్రం సహకారంతో ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు కూడా ఇచ్చారు. ఎట్టకేలకు ప్రభాకర్ రావు హైదరాబాద్ కు వస్తుండటంతో ఈ కేసులో ఎలా టర్న్ అవుతుదోనని ఆసక్తి నెలకొంది.

## దత్తాత్రేయది పేరుకు హిందుత్వం

(మొదటి పేజీ తరువాయి)

శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకా విష్కరణ కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగిం ది. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం రచించారు. ఈ కార్యక్రమా నికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్ర బాబు, రేవంత్‌రెడ్డి, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ నజీర్, ఏపీ మంత్రి సత్యకుమార్, పలు రాష్ట్రాల గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు హాజర య్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ అని అన్నారు. దత్తాత్రేయను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. "దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకిక వాదం. ఆయన పాటించేది మత సామరస్యం. 'అలయ్ బలయ్' పేరుతో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తెచ్చారు. అందరినీ కలిపేందుకు వేదిక రూపొందించారు. ఆయనకు విరోధులు ఎవరూ ఉండరు. ఆయనకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదు. దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు, సీఎంలకు లేఖలు రాశారు. లేఖలు రాయడంలో అంబాసిడర్‌గా నిలిచారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారు. ఉత్తర, దక్షిణ భారత్ ప్రజలతో ఆయన మమేకమయ్యారు" అని చంద్రబాబు తెలిపారు **రాజకీయాల్లో నీతి, నిజాయితీ: సిద్ధాంతాలు ముఖ్యం: వెంకయ్య** బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ రచించారని తెలిపారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ సిద్ధాంతాలు ముఖ్యమని ఉద్ఘాటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే వారికి ఎన్నికల్లో సరైన జవాబివ్వాలని వెంకయ్యనాయుడు తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణలో టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కీలక పాత్ర

హైదరాబాద్,జూన్8:తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం దక్కేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా బిసి నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎస్సి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు వివేక్, అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రివర్గంలో చోటటు దక్కింది. ఎస్టీ వర్గానికి చెందిన రామచంద్రు నాయక్ కి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా అవకాశం లభించింది. మహేష్ కుమార్ గౌడ్ చేసిన ముఖ్య సూచనలను కాంగ్రెస్ అధిష్టానం పరిగణనలోకి తీసుకుని, సామాజిక న్యాయానికి మద్దతుగా నిర్ణయం తీసుకుంది. బిసి, ఎస్సి, ఎస్టి వర్గాల నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలన్న దిశగా పార్టీ హైకమాండ్‌ను ఒప్పించడంలో మహేష్ సఫలమైన తీరు ప్రశంసనీయం. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న దృఢ సంకల్పంతో ఆయన పనిచేస్తున్నారు. కాంగ్రెసు పార్టీ సామాజిక సమతుల్యతకు కట్టుబడి పనిచేస్తున్నదన్న విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి రుజువు చేసింది.

## మంత్రి తుమ్మలకు ఈటల స్ట్రాంగ్ కౌంటర్



/హైదరాబాద్,జూన్8:బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల.. కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు. హైదరాబాద్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదని తెలిపారు. కాళేశ్వరంలోని అనేక ప్రాజెక్టుల రీడిజైనింగ్ను కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. త్వరలోనే అన్ని జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు, సూచనలు బయటపెడతా అని చెప్పారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై..కాళేశ్వరం ప్రాజెక్టు అంశం అసలు కేబినెట్ ముందుకే రాలేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కేబినెట్లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏదీ జరగదని గుర్తుచేశారు. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ చర్చించలేదనడం సరికాదని అన్నారు. ప్రాజెక్టు విషయంలో తీసుకున్న ప్రతీ నిర్ణయంపై కేసీఆర్ అందరితో సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రులు తుమ్మల, జూపల్లి,

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
సోమవారం,
జూన్ 09, 2025



## మృగశిర కార్తె.. మార్కెట్‌లో చేపల కోసం క్యూకట్టిన జనం..



**హైదరాబాద్:** మృగశిర అనగానే గుర్తొచ్చేది చేపలు ఈ కార్తె మొదటి రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తున్నది. కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మంచి దని పెద్దలు చెబుతుంటారు. ప్రధానంగా ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఈ చేపలు ఎంతో మంచిది. దీంతో చేపల మార్కెట్లలో రద్దీ పెరిగింది. హైదరాబాద్‌లోని చేపట్ల మార్కెట్లన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయి. ముషీరాబాద్ వద్ద రాంనగర్ చేపల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నది. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. చేపల కోసం జనాలు క్యూకడుతున్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 24 గంటల సమయం

**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతపు సెలువు దినం తోపాటు తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవులు ముగింపు దశకు వస్తుండడంతో వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 88,257 మంది భక్తులు దర్శించుకోగా 45,068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు.



## సహనం కోల్పోయిన ఆరోగ్య మంత్రి.. చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్



**పనాజి:** ఆరోగ్య మంత్రి సహనం కోల్పోయారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో)పై అందరి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగక ఆ సీనియర్ డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఆ మంత్రి తీరుపై విమర్శలు వచ్చినప్పటికీ తన చర్యను ఆయన సమర్థించుకున్నారు. బీజేపీ పాలిత గోవాలో ఈ సంఘటన జరిగింది. ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే శనివారం ఆకస్మికంగా బాంబోలిమ్‌లోని గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌ను సందర్శించారు. క్యాజువాలిటీ వార్డులో తన అత్తపై డాక్టర్ అహంకారంగా ప్రవర్తించారన్న సీనియర్ జర్నలిస్ట్ ఆరోపణను మంత్రి ప్రస్తావించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) డాక్టర్ రుద్రేష్ కుర్తికర్‌పై అందరి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆ సీనియర్ డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అక్కడికక్కడే ఆదేశించారు.కాగా, డ్యూటీలో ఉన్న సీఎంవోను తొలగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే తీరును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తప్పుపట్టింది. అయితే తన చర్యను ఆ మంత్రి సమర్థించుకున్నారు. రోగి పట్ల ఆ వైద్యుడు అహంకారపూరితంగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. వైద్య సేవలు నిరాకరించిన రోగికి తాను అండగా నిలిచినట్లు చెప్పారు. అందుకే ఆ డాక్టర్‌తో తన ప్రవర్తనపై క్షమాపణ చెప్పబోనని మీడియాతో అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, జూన్ 08 :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణ ఖేడ్ క్యాంపు కార్యాయలంలో ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. పెద్ద శంకరంపేట మండలం టెంకటి గ్రామానికి చెందిన జింక కాశీరాం దవాఖాన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.27 వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేశారు. నిజాంపేట మండలం నాదదర్ గ్రామానికి చెందిన చిన్న నాయకుని బాలయ్యకు రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనం అంజయ్య, గోవింద్, అడివప్ప, సాయిలు, రాంగొండ, నారాగౌడ్, రాజు, తదితరులున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు పంపాలి.. బడిబాట ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు



**పాపన్నపేట, జూన్ 8 :**మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో అత్యంత విద్యావంతులై, మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోటివేట్ చేస్తున్నారు.విద్యార్థులు ప్రభుత్వ బడులకి వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థానాదీషుల కోట ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, మంగ నరసింహులు, శ్రావణ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి

**అమరావతి :** ఏపీలోని అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. జిల్లాలోని డుంబ్రిగూడ మండలం గుంటసీమ గ్రామానికి చెందిన ముగ్గురు ఆదివారం ఉదయం చెరువులో ఈతకు వెళ్లారు.ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఊపిరాడక మృతి చెందారు.మృతులు కొర్ర సుశాంత్, కోతంగి పంచాయతీ బిల్లాపుట్ గ్రామానికి చెందిన గుంట భానుతేజ, సాయికిరణ్‌గా గుర్తించారు. సాయికిరణ్ వేసవి సెలవుల కారణంగా వారం క్రితం మేనమామ ఇంటికి రాగా ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి కేసీఆర్ నివాళులు.. ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత

**హైదరాబాద్:**సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్యల్సనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారుకొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ఆదివారం ఉదయం 5.45 గంటలకు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో తుది శ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు.అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు.కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.అపస్మారక స్థితి నుంచి ఆయన బయట పడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు.ఆయన భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తరలించారు.



మధ్యాహ్నం 3 గంటల తర్వాత జూబ్లీ హిల్స్‌లో మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు

## మోడల్ స్కూల్‌గా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల.. పెరుగుతున్న కొత్త ఆడ్మిషన్లు

**మంచాల, జూన్ 8:** కార్పొరేట్ పాఠశాలను తలదన్నే రీతిలో ప్రభుత్వం పాఠశాలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో మంచాల మండలం ఆరుట్ల ఉన్నత పాఠశాలను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేశారు. జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రీప్రైమరీ స్కూళ్లు అన్నీ ఒకే ప్రాంగణంలో ఉండటంతో ఈ స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు.గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆరుట్ల పాఠశాల సందర్శించి, ప్రజల భాగ్యస్వామ్యంతో పాఠశాలను అభివృద్ధి చేస్తానని తల్లిదండ్రులకు వివరించారు. దీనితో పాఠశాల ఆవరణలో విద్యా కమిషన్ చైర్మన్ తోపాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు. ఉద్యోగస్తులతో ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. ఎస్ఎంసీగా రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందిన వరంగల్ జిల్లా మామిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆరుట్ల గ్రామస్థులను తీసుకెళ్లి చూపించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కొంగర రావిరాల్లో ఉన్న ఒక ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలను కూడా పరిశీలించారు. దీంతో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ మురళి తోపాటు కమిటీ సభ్యులు సైతం ఇటీవల ఆరుట్ల పాఠశాలను సందర్శించి ఈ పాఠశాలను పబ్లిక్ స్కూల్‌గా నామకరణ చేసి ప్రత్యేక నిధులు కేటాయించారు.ఇంగ్లీష్ మీడియానికి ప్రవేశంతెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటులో భాగంగా ఆరుట్ల పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్థాయి నుంచే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టనున్నారు. డిజిటల్ తరగతులకు గాను గదుల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. అదేవిధంగా పాఠశాల ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు కోసం జీఎంఆర్ సంస్థ ముందుకు వచ్చింది. అదేవిధంగా విశాలమైన క్రీడాస్థలానికి కూడా ఏర్పాటు చేశారు. 26 మందితో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయడంతో వారు గ్రామంలో చొరుగా ప్రచారం నిర్వహించడమే కాకుండా ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్లో చేర్పిస్తున్నారు. ఇప్పటికే పాఠశాలలో 570 మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం పాఠశాల పునః ప్రారంభంలోపే మరో 400 మంది విద్యార్థులు చేరేందుకు అడ్మిషన్లు కూడా తీసుకుంటున్నారు. మొత్తం మీద తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు కూడా ఆరుట్ల పబ్లిక్ స్కూల్లో చేరేందుకు చాలామంది క్యూ కడుతున్నారు



పాఠశాలకు ఎస్ డి ఎఫ్ రూ 2 కోట్లు విరాళం

ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమొక్రటిక్ ఫోరం సంస్థ విరాళంగా రెండు కోట్ల రూపాయలను ఇచ్చింది. ఈ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇది గాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 28 లక్షల రూపాయల నిధులు కేటాయించడంతో ఈ నిధులతో పాఠశాల ఆవరణలో సీసీ రోడ్లు, ప్రహరీ గోడ, లైబ్రరీ, క్రీడ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## చేప మందు పంపిణీ షురూ.. భారీగా తరలివచ్చిన ఆస్తమా రోగులు

**హైదరాబాద్:** ఆస్తమాతో బాధపడుతున్న రోగులకు బత్తిని సోదరులు ప్రతి ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ప్రతి ఏడాది మృగశిర కార్తె సందర్భంగా బత్తిని కుటుంబ సభ్యులు చేప మందును పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా ఆస్తమా బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. చేప ప్రసాదం కోసం వచ్చిన ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి 42 క్యూలైన్లను ఏర్పాటు చేశారు. 13 కౌంటర్ల ద్వారా ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. పోలీసులు భారీ బందోస్తు ఏర్పాటు చేశారు. కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిఘా పెట్టారు.ఆది సోమవారాల్లో జరుగనున్న ఈ కార్యక్రమం కోసం.. ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నది. నగరం నలుమూలల నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు 140 స్పెషల్ బస్సులను తిప్పుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్ నుంచి బస్సులను సిద్ధంగా ఉంచింది. ప్రయాణికుల కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తుండగా, జల మండలి మంచినీటి సరఫరా చేస్తున్నది. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన చేప ప్రసాదం పంపిణీ, సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగనుంది. దీనికోసం మత్స్య శాఖ లక్ష చేప పిల్లలను సిద్ధంగా ఉంచింది.



## 12 గంటలకు కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షుడు

**హైదరాబాద్:**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. కేబినెట్‌లో ఎప్పటినుంచో ఖాళీగా ఉన్న ఆరు స్థానలలో గాను మూడు లేదా నాలుగు బెర్తులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం తెలిపింది. ఇక కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి) పేర్లు ఖరారయ్యాయి. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందింది. కొత్త మంత్రులు ఈ ఆదివారం మధ్యాహ్నం 12:19 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయిస్తారు.సామాజిక వర్గాల వారీగా చూస్తే, ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్ పేరు ఖరారు కాగా, మాదిగ సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అవకాశం లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు నేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మరోవైపు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కొత్త మంత్రులకు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న మంత్రులు వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు ఆయన అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ స్పీకర్ కాబోతున్న రామచంద్ర నాయక్‌కు కూడా మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తుందని, అందుకే కులగణన చేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నూతన నియామకాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్.. కుర్మిద్దకు తరలింపు.. ఆందోళన చేస్తున్న మేడిపల్లి గ్రామస్తులు

**యాచారం, జూన్8:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను తరలిస్తున్నారు. మేడిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఈ పీఎస్‌ను ఇప్పుడు కుర్మిద్దకు తరలించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది.గ్రీన్ ఫార్మాసిటీ ప్రాజెక్ట్ పరిధిలోని యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాలకు భద్రతను కల్పించడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 జూన్‌లో ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. అనుకున్నదే తడవుగా అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో రాచకొండ కమిషనర్ సమక్షంలో యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాల పరిధిలోని 20 గ్రామాలు, వాటి అనుబంధ గ్రామాలను కలుపుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో అద్దె భవనంలో "హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఠాణా"ను ఏర్పాటు చేసింది. సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్సైలు, 20 మంది పోలీస్ సిబ్బందిని నియమించింది. అయితే దీన్ని కుర్మిద్దకు తరలించాలని అధికార యంత్రాంగం తాజాగా నిర్ణయించింది. కందుకూరు, కడ్తాల్ మండలంలోని దూర ప్రాంత ప్రజలకు అనుకూలంగా, అన్నివేళల్లో అందుబాటులో ఉండేందుకు ఠాణాను కుర్మిద్దకు తరలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం ఇప్పటికే ప్రణాళిక కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

**త్వరలో ఫార్మా పీఎస్ తరలింపు..**

మేడిపల్లి గ్రామంలో ఉన్న పీఎస్ కందుకూరు మండల ప్రజలకు దూరం కావడంతో అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని గ్రామాలకు మధ్యలో ఉండేలా పోలీస్ స్టేషన్‌ను కుర్మిద్ద గ్రామానికి తరలిస్తున్నారు. గతంలో కుర్మిద్దలోని ఓ అద్దె భవనంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేశారు. అదే భవనంలోకి ఇప్పుడు ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను మారుస్తున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు సంబంధించి మరమ్మతు పనులు పూర్తి చేపట్టారు. మరో రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి కానున్నాయి. ఆ వెంటనే కుర్మిద్దకు ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్‌ను మార్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే మేడిపల్లి నుంచి పోలీస్ స్టేషన్‌ను తరలించవద్దని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పీఎస్ పరిధిలోకి 19 గ్రామాలు**

హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి యాచారం, కందుకూరు, కడ్తాల్ మండలాలలకు చెందిన 19 గ్రామపంచాయతీలు వాటి అనుబంధ గ్రామాలు రానున్నాయి. యాచారం మండలం నుంచి మేడిపల్లి, నక్కర్త, నానక్‌నగర్, పిల్లిపల్లి, తాటిపర్తి, గొల్లగూడ, కుర్మిద్ద, మర్లకుంటతండా, కందుకూరు మండలం నుంచి సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, ఉట్లపల్లి, మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం, పంజాగూడ, మాలగూడ, బేగరికంచె, సార్లరావులపల్లి, సార్లరావులపల్లి తండా, బండమీది తండా, గుట్టలతండా, పోచమ్మగడ్డతండా, పోతుగడ్డతండా కడ్తాల మండలం పల్లెచెల్కతండాలను ఎంపిక చేశారు.



సోమవారం,
జూన్ 09, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



**తిరుపతి :** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజు ఆదివారం గోవిందరాజ స్వామి సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ వాహన సేవ సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించు కున్నారు.సూర్యుడు తేజోనిధి, సకలరోగ నివారకుడు, ప్రకృతికి చైతన్యప్రధాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధులు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయని అర్చకులు వెల్లడించారు.అనంతరం సతీసమేతంగా గోవిందరాజస్వామివారికి స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, చందనంతో స్వామివారికి అభిషేకం చేశారు.రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి ప్రభుత్వానికి విరుద్ధంగా కాగ్ నివేదికలు : వైఎస్ జగన్



**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చెబుతున్న విషయాలకు పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలుచెబుతున్నాయని శనివారం ట్విటర్‌లో పేర్కొన్నారు. గత ఏప్రిల్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లు ఉన్నట్లుగా ప్రభుత్వం ప్రకటన చేసిందని అయితే కాగ్ నివేదిక ప్రకారం 24.20శాతం తగ్గిందని ఆరోపించారు.వాస్తవ విషయాల నుంచి తప్పించుకోవడానికి కూటమి సర్కార్ మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని మండిపడ్డారు. గత సంవత్సరంతో పోల్చి పన్ను ఆదాయాలు, పన్నేతర ఆదాయాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తుందని విమర్శించారు.

# మృగశిర కార్తెతో చేవెళ్లలో చేపలకు భలే డిమాండ్



**చేవెళ్ల టౌన్, జూన్ 8:** మృగశిర కార్తెలో చేపలు తింటే మంచిదని పెద్దలు చెబుతుంటారు. దీంతో మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో చేపల కొనుగోలు కోసం జనాలు పెద్దఎత్తున క్యూకట్టారు.మృగశిర కార్తె రోజు చేపల కూర తింటే శ్వాస సంబంధి తమైన వ్యాధులు నియంత్రించడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నమ్మకం. ఉబ్బసం, ఆయాసం ఉన్నవారికి ఇవాళ చేపలు తినడం ఎంతో మంచిదని అంటారు. దీంతో చేపల మార్కెట్‌లో రద్దీ పెరిగింది. డిమాండ్ ఎక్కువ కావడంతో ఇవాళ చేపల ధరలను విపరీతంగా పెంచేశారు. చేపలు కిలో రూ.200 నుంచి 250 వరకు పెంచేశారు. మృగశిర కార్తె ప్రారంభంతో పాటు ఆదివారం కావడంతో చేపల ధరలతో పాటు చికెన్ ధరలకు కూడా రెక్కలొచ్చాయి. ఇవాళ కిలో చికెన్ రూ.300 కాగా, నాటు కోడి కిలో రూ.700 వరకు పలికింది.

# పెళ్లి నుంచి ఇద్దరు బాలికలు కిడ్నాప్.. వారిపై నలుగురు సామూహిక అత్యాచారం




**భువనేశ్వర్:** పెళ్లి వేడుకలో పాల్గొన్న ఇద్దరు బాలికలను ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. వారిని జనం లేని ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. నలుగురు వ్యక్తులు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఒడిశాలోని గంజాం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 3న జరిగిన పెళ్లి వేడుకలో 14, 15 ఏళ్ల వయస్సున్న ఇద్దరు బాలికలు పాల్గొన్నారు. ఒక బాలికకు తెలిసిన వ్యక్తితోపాటు మరో వ్యక్తి వారిని మభ్యపెట్టి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడకు మరో ఇద్దరు వ్యక్తులు చేరుకున్నారు. నలుగురు కలిసి ఇద్దరు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.కాగా, బాలికల కోసం వెతికిన కుటుంబ సభ్యులు జనం లేని ప్రాంతంలో వారిని గుర్తించారు. వారిపై లైంగిక దాడి జరిగినట్లు తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన నలుగురు నిందితులు విశాఖపట్నం పారిపోతుండగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత.. ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్




**ఇంఫాల్:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ తెగకు చెందిన వాలంటీర్ గ్రూప్ అరంబాయ్ టెంగోల్ నాయకుడు కానన్ సింగ్‌ను పోలీసులు ఇంఫాల్‌లో శనివారం అరెస్టు చేశారు. దీంతో మెయితీ తెగకు చెందిన యువత పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనకు దిగారు. షాపులను ధ్వంసం చేయడంతోపాటు రోడ్లపై టైర్లను కాల్చివేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కానన్ సింగ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇంఫాల్‌లోని క్వాకైథల్ ప్రాంతంలో తుపాకీ చప్పుళ్లు వినిపించాయని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కాగా, తాజా ఉద్రిక్తల నేపథ్యంలో శనివారం రాత్రి 11.45 గంటల నుంచి ఐదు లోయ జిల్లాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ఆంక్షలు ఐదు రోజులపాటు అమల్లో ఉంటాయని పేర్కొంది. శాంతిభద్రతల దృష్ట్యా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను సస్పెండ్ చేసినట్లు తెలిపింది.

# అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ఆస్ట్రేలియా బృందం

**కీసర, జూన్ 8:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంబేద్కర్ సంఘం నేతలు కృషి చేయడం చాలా అభినందనీయమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలో ఆదివారం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 175వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డితో పాటు ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్, పార్లమెంట్ సెక్రటరీలు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బోనాలు, బతుకమ్మలతో ఆస్ట్రేలియా బృందానికి కీసర మహిళ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఆస్ట్రేలియా షీనా వాట్ ఎంపీకి మల్లారెడ్డి బతుకమ్మను ఎత్తారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్, పార్లమెంట్ సెక్రటరీలు ఇండియాకు వచ్చి కీసరలోని అంబేద్కర్‌కు జ్ఞానమాలను సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండల అంబేద్కర్ అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు ఆస్ట్రేలియా బృందానికి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్, ఆస్ట్రేలియా డెలిగేషన్ కన్వీనర్ గుర్రం శ్రీధర్‌రెడ్డి, ఆస్ట్రేలియా డెలిగేషన్ మినిస్టర్స్ పాలిన్ రిచర్డ్స్, పార్లమెంట్ సెక్రటరీ బెలిండా విల్సన్, జూలియన్ ఆడిసన్, అనిల్ కొలన్, మండల నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, గుర్రం మల్లారెడ్డి, సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

**కీసరగుట్టలో పూజలు**

ఆస్ట్రేలియా బృందం వారంతా కీసరలో అంబేద్కర్‌కు జ్ఞానమాల అనంతరం కీసరగుట్టకు వెళ్లి స్వామివారి కి ప్రత్యేక పూజ



కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వారిని శాలువలతో ఘనంగా సత్కారించారు.

# రైతు మిత్ర పంటల యజమాన్య సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం : కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల రూరల్ జూన్ 8 :** రైతుల సంక్షేమానికి కీలకమైన రైతు మిత్ర ఫార్మర్ ఫ్రెండ్ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో మాత్రమే ప్రత్యేకంగా ప్రారంభించబడుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి పంటల సమస్యలకు సమగ్ర పరిష్కారం అందించనున్నారు.రైతు మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతీ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు వ్యవసాయ డివిజన్ హెడ్ క్వార్టర్స్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా రైతులు తమ పంటల నిర్వహణ, మృత్తిక, నీటి వనరుల,



చీడపీడల వంటి అంశాలపై నిపుణుల మార్గదర్శకంలో పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పంటలకు సంబంధిత సమస్యల సమగ్ర పరిష్కారం అవసరాన్ని బట్టి ప్రత్యేక సలహాలు అందించను న్నారు. నిపుణుల ప్రత్యక్ష మార్గనిర్దేశం ద్వారా రైతులకు అవగాహన పెంపొందించబడుతుంది. కార్యచరణ విధానంపై ప్రతి సోమవారం ఇద్దరూ లేదా ముగ్గురు శాస్త్రవేత్తలతో, రైతులతో వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా సమావేశం అవుతారు.రైతుల సమస్యల రికార్డులను ప్రామాణికంగా నిర్వహించడమే కాకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది ఈ పైలెట్ ప్రాజెక్టు తేది 9 .6 .2025 జిల్లాలోని ప్రతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ADA) (R) కార్యాలయంలో ప్రారంభమవుతుంది రైతులందరి అవకాశం ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# కీసర వార్డు కార్యాలయం మార్చితే సహించేది లేదు కీసరలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా

**కీసర, జూన్ 8:** మేడ్చల్ మల్కాజిగిరి కీసరలోని వార్డు కార్యాలయాన్ని కీసర నుంచి మార్చితే సహించేది లేదని పలు రాజకీయ పార్టీల నేతలు హెచ్చరించారు. వార్డు కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి మార్చవద్దంటూ కీసరలోని ప్రధాన చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం నాడు పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కీసరను ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నోసార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించు కోలేదని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకంగా కీసరను తీసుకెళ్లి దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం చేసి పెద్ద తప్పు చేశారని అన్నారు. దీనివల్ల కీసరకు ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వార్డు కార్యాలయాన్ని కీసర నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పందించి వార్డు కార్యాలయం కీసరలోనే ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు విమర్శలపై హరీష్‌రావు కౌంటర్

మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా..కాళేశ్వరంపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలకు పిన్ టు పిన్.. కౌంటర్ ఇచ్చారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార లాంటిదన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదన్నారు. కాళేశ్వరం అంటే.. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు అన్నారు. 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 240 టీఎంసీల నీటి వినియోగం ఇవన్నీ కాళేశ్వరంలో భాగమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నాయని, 2 పిల్లర్లు కుంగితే, ప్రాజెక్ట్ మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని



మండిపడ్డారు హరీష్.8 ఏళ్లలో కనీసం అనుమతులు తేలేదు: 2007లో ప్రాణహిత చేవేళ్లకు శంకుస్థాపన చేసి.. నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న కాంగ్రెస్.. 8 ఏళ్లలో కనీసం ప్రాజెక్ట్‌కు అనుమతులు తేలేదని విమర్శించారు హరీష్‌రావు. కాళేశ్వరంతో అనేక చెరువులు, చెక్ డ్యాంలు నింపామన్నారు. కాళేశ్వరం నీళ్లతోనే తెలంగాణలో సాగు పెరిగిందని చెప్పారు.కాళేశ్వరంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని టీవీ9తో చెప్పారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఏడాదికి 10 టీఎంసీలకు మించి వాడుకోలేదని, 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను పక్కన పెట్టి..లక్ష కోట్లు వృధా చేసి కాళేశ్వరం కట్టారని విమర్శించారు.ఇదిలా ఉండగా, మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం మానుకోవాలన్నారు హరీష్‌రావు. కాళేశ్వరంతో తెలంగాణకు మేలు జరిగిందని బీఆర్ఎస్ అంటుంటే.. కాళేశ్వరంతో ఉపయోగమే లేదని, పైగా ప్రాణహిత-చేవేళ్ల కట్టకుండా నష్టం చేశారని కాంగ్రెస్ అంటోంది. మొత్తానికి కాళేశ్వరం మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్, కేసీఆర్ విచారణకు హాజరైన తర్వాత.. ఇంకేం జరుగుతుందోనని ఉత్కంఠగా మారింది.

# కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డికి షాక్.. 20 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి!

**బొంరాస్ పేట:** సీఎం రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలో షాక్ తగిలింది. దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. పార్టీని అంటిపెట్టుకుని ఉండి, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కష్టపడిన వారికి ప్రతిచోట అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఆ అవమానాలు భరించలేకనే ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల్లో ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.రాబోయే స్థానిక సంస్థల్లో అన్ని సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో మనమే గెలవబోతున్నామని తెలిపారు. కాగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నరసింహారెడ్డి, వెంకటప్ప, శివరాజా, వెంకటేశ్, బాబు, పెద్ద లక్ష్మణ్, నరసింహ,



రాఘవేంద్ర, గోపాల్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# దేశంలో కరోనా పంజా..! 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో 822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు.వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో




బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షనాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

# కాంగ్రెసోళ్లకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై విమర్శలు..

## విచారణకు అధికారుల ఆదేశం!



**మేడ్చల్, జూన్8):** కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే ప్రచారం నేపథ్యంలో అధికారులు చర్యలకు దిగారు. ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులు జరిగేలా విచారణ చేయనున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఎంపిక చేసిన 216 మంది లబ్ధిదారుల్లో అర్హులు కాని కాంగ్రెస్ నాయకులు, అనుచరులు, బంధుమిత్రులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఏకంగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనం ఉండటం వల్లే అర్హులకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేలా విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పుడు ఇలా ఉంటే ముందు ముందు ఎలా ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపులో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉంటే ముందు ముందు ఎలా అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పూర్తి స్థాయిలో ఇంకా ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రారంభం కాకుండానే కాంగ్రెసోళ్లకే పథకాలను వర్తింపజేస్తే పరిస్థితి ఏమిటని దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలు ఉండగా ఇందులో మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమైన విషయం విదితమే. మూడు నియోజకవర్గాలలో దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉంటే ఈ పథకం నీరుగారి పోనుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు జోక్యం లేకుండా చూడాల్సిన అవసరం అధికారులకు ఉందని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 1.42 లక్షల దరఖాస్తులు రాగా మరికొందరు ఇప్పటికే ఇంకా దరఖాస్తులను ఇస్తూనే ఉన్నారు. మొదటి విడతలో మాత్రం నియోజకవర్గానికి 3,500 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. లక్షలో వచ్చిన దరఖాస్తుదారులకు ఏ మేరకు ఇందిరమ్మ ఇండ్లను వర్తింపజేస్తారన్నాది ప్రశ్నర్థకరంగా మారింది.

# మాగంటి గోపీనాథ్ మృతిపట్ల ప్రముఖుల సంతాపం..

**హైదరాబాద్:**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్ల మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కవిత సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతి పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గోపీనాథ్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తనను తీవ్రంగా బాధించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మాగంటి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ముందుకు సాగాలని..వారికి భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు. కింది స్థాయి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గోపీనాథ్.. ఎమ్మెల్యేగా ఎదిగారని మంత్రి పొన్నం ప్రభా కర్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారన్నారు. ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతాపా తెలిపారు. మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజల తలలో నాలుకగా నిలిచారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవం తుడిని ప్రార్థిస్తూ.. కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయన అకాల మరణం హైదరాబాద్ నగర ప్రజలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,



శోఖార్తులైన వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన గోపినాథ్ మరణ వార్త తెలుసుకొని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవం తుడిని ప్రార్థిస్తు, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు .ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హఠాన్మరణం పట్ల సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సహచర ఎమ్మెల్యే మరణం బాధ కలిగించిందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగా మంచి సంబంధాలు ఉన్నాయని, ఈ మధ్యకాలం లోనే ఇంటికి రావాలని కూడా ఆహ్వానించారని గుర్తుచేసుకున్నా రు. మాగంటి గోపీనాథ్ చిన్న వయసులోనే ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి ప్రవేశించి విద్యార్థి యువజన నాయకుడుగా అంచలంచలుగా ఎదిగినారన్నారు. మూడుసార్లు శాసనసభ్యులు గా ఎన్నికైనారని గుర్తు చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆకస్మిక మృతిపై శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రాజన్న కోడెల మృతిలో ప్రథమ ముద్దాయి మంత్రి కొండా సురేఖ..

## ప్రతీ నెలా రూ.5 లక్షల గడ్డిస్కాం : చల్మెడ లక్ష్మీనరసింహారావు



**వేములవాడ, జూన్ 8:** వేములవాడ రాజన్న కోడెల మృతిలో ప్రథమ ముద్దాయి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించిన కోడేలు అధికారిక లెక్కల ప్రకారం 33 మృతిచెందగా.. చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదివారం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. తప్పంతా వారే చేసి ఎదుటివారిపై బురద జల్లినట్లుగా కొండా సురేఖ తీరు ఉందని ఆయన విమర్శించారు. కలెక్టర్ కన్వీనర్ గా ఉండి ఒక్కో రైతుకు పక్కాగా వివరాలు తీసుకొని నిబంధన ప్రకారం రెండు కోడెలను మాత్రమే ఇవ్వాలని నిర్ణయించగా దేవాదాయ శాఖ మంత్రి ఈ నిబంధనలను తుంగలో తొక్కిందన్నారు. తన సిఫారసు లేక ద్వారా గీసుకొండకు చెందిన రాంబాబు అనే వ్యక్తికి అక్రమ పద్ధతిలో అధికారులపై ఒత్తిడి తెచ్చి 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇందులో 49 కోడలు మాయమైపోగా, అతనిపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై రాంబాబును జైలుకు వెళ్లిన విషయం కూడా మీడియాలో కథనాలు వచ్చాయని చూపారు. రాజన్న భక్తుల విశ్వాసానికి, నమ్మకానికి ప్రతీకైన కోడెలు మృత్యువాత పడటంలో ప్రధాన మొదటి ముద్దాయి మంత్రి సురేఖనేనని విమర్శించారు. దీంతో డిసెంబర్ మాసం నుండి కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా రాజన్న గోశాలలో 500 ఉండాల్సిన చోట 1300 చేరాయని అన్నారు. ఇక్కడ అసలైన రాజకీయం ఎవరు చేస్తున్నారో ఆలోచించాలన్నారు. గత ప్రభుత్వం ఏడాదికి 100 కోట్ల రూపాయలు ఇస్తానని మోసానికి పాల్పడిందని మంత్రి సురేఖ ఆరోపించడంలో అర్థం లేదన్నారు. రాజన్న ఆలయానికి 30 ఎకరాలు సేకరించింది గత ప్రభుత్వమేనని గుర్తు చేశారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎకరం స్థలం కూడా సేకరించింది గత ప్రభుత్వమేనని గుర్తు చేశారు. వందల కోట్ల రూపాయలతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలిపింది కూడా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి సురేఖకు తెలువకపోవడం దురదృష్టం అన్నారు. ఇప్పుడు రాజన్న ఆలయాన్ని చేపట్టే విస్తరణ కూడా గత ప్రభుత్వం సేకరించిన స్థలంలోనే అని కూడా తెలువకపోవడం ఆమె చేపడుతున్న మంత్రి పదవికి అర్థం లేదని గాటుగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా అవగాహన లేకుండా కోడెలు లంపి స్కిన్ డిసీజ్‌తో చచ్చిపోతున్నాయని తెలపడం ఆయనకు ఉన్న శ్రద్ధ ఏమిటో తెలిసిపోయిందని ఎద్దేవా చేశారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే సరైన పోషకాహారం అందక చనిపోతున్నాయని వెల్లడిస్తున్న కనీస వివరాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నా తీరు అధికారంలో ఉంటే చెప్పిందే చెల్లుబాట వుతుందనేది ఆయన తీరు ఉన్నట్లుగా విమర్శించారు. గత ప్రభుత్వం రూపొందించిన నమూనాలనే ప్రచారం చేసుకుంటున్నారువేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం రూపొందించిన నమూనాలు, అంచనాలతో కూడిన ఛాయాచిత్రాల అభివృద్ధి పేరుతో పత్రికల్లో వస్తున్న కథనాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోషల్ మీడియాలో అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కనీసం ఇప్పటివరకు డీపీఆర్, నమూనాలను కూడా రూపొందించకుండా మీడియాలో వస్తున్న కథనాలను మాత్రం తాము చేయబోతు న్నట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరి ఇలానే కొనసాగుతాయా లేవా అనేది కూడా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 15 నుండి ఆలయాన్ని మూసివేస్తామని భక్తుల్ని ఆగం చేశారు హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ వేదికగా సమావేశం నిర్వహించి జూన్ 15 నుండి రాజన్న ఆలయాన్ని బంద్ చేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేశారని విమర్శించారు. ఇక రాజన్న ఆలయం బంద్ అవుతుందన్న నేపథ్యంలో స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి నిత్యం 20 వేల నుండి 30 వేల మంది భక్తులు దర్శనానికి వస్తుండగా వారికి కనీస వసతి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గంటల తరబడి నిరీక్షించి క్యూ లైన్ లో భక్తులు పడిపోతున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రద్దీకి తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజన్న గోశాలలో గడ్డి స్కాం వేములవాడ రాజన్న ఆలయంలోని గోశాలలో ప్రతీ రోజు గడ్డి పశువులకు వేయకుండా అవినీతిపరులు స్కాంకు పాల్పడుతున్నారని చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. రోజుకు 10 టన్నుల చొప్పున గడ్డిని కోడెలకు అందించేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహించారన్నారు. పది టన్నుల గడ్డిని అందజేయాలంటే కనీసం 25 ఎకరాల్లో పచ్చి గడ్డి వేసి ఉండాలన్నారు. సదర్ కాంట్రాక్టర్‌కు 8 ఎకరాల వరకే ఉన్నట్టుగా తనకు సమాచారం ఉందని, ఇందులో ప్రతిరోజు కేవలం రెండు టన్నులు మాత్రమే పచ్చి గడ్డి తెస్తూ మిగతా ఆరు టన్నులు కాగితాల్లోనే నమోదు అవుతున్నాయని ఆరోపించారు. సుమారు రోజు 16 వేల రూపాయలు, నెలకు దాదాపు 5 లక్షల రూపాయల వరకు గడ్డి కోడెలకు వేయకుండా స్కామ్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమగ్ర దర్యాప్తు జరిపించి కనీసం గడ్డినైనా సక్రమంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు ఎవరూ చేయడం లేదని, రాజన్న భక్తుల మనోభావాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కనీసం పశువులకు కడుపునిండా తిండి పెట్టాలని మాత్రమే తాము మాట్లాడుతున్నామని.. ఇలాంటి విషయాలు కూడా మంత్రికి తెలియకపోవడం విడ్డూరమన్నారు. కోడెల మృతిలో బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని గడ్డిలో జరుగుతున్న స్కాంపై విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, జోగిని శంకర్, నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, ముద్రకోల వెంకటేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, రాధా కిషన్ రావు, అనిల్ కుమార్, నరేష్ తదితరులు ఉన్నారు.

# బ్లాక్ బర్లీ రైతులకు వర్రీ.. గిట్టుబాటు ధరలేక ఆందోళన

ఏపీలో పొగాకు రైతుల కష్టాలు తీరడం లేదు. అధికార, విపక్షాల మధ్య విమర్శల దాడి పెరుగుతుందే తప్ప.. కొనుగోళ్లు మాత్రం జరగడం లేదని.. పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వైసీపీ అధినేత జగన్ ఈ నెల 11న.. పొదిలిలో పర్యటించనున్నారు. ఏపీలో పొగాకు రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. బ్లాక్ బర్లీ సాగు చేసిన రైతులు పంటకు గిట్టుబాటు ధర లేదంటున్నారు. ఎంతోకొంతకు అమ్ముకుందామని వెళ్తే.. గ్రేడింగ్ పేరుతో పొగాకు బేళ్లను వెనక్కి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోళ్లు జరగడం లేదంటూ.. రైతు సంఘాల నేతలు కూడా మార్కెట్ యార్డుల్లో ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏడు కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతామన్నా.. పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు మాజీ



సీఎం, వైసీపీ అధినేత జగన్. ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలి మార్కెట్ యార్డుకు జగన్ వెళ్తారు. రైతుల సమస్యలు తెలుసుకుంటారు. పొగాకు కొనుగోళ్లపై ఇప్పటికే రివ్యూ చేసిన సీఎం చంద్రబాబు.. మార్క్ ఫెడ్‌కు 350 కోట్లు కేటాయించారు. సీఎం రివ్యూపై బ్రీఫింగ్ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు.. రాష్ట్రవ్యాప్తంగా 80వేల మెట్రిక్ టన్నులకు పైగా పొగాకు పండిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనాలనీ సీఎం ఆదేశించారని చెప్పారు. పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. 12వేలకు ధర తగ్గకుండా.. చివరి పొగా బేళ్ల వరకు ప్రభుత్వం కొంటుందని భరోసా ఇచ్చారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు రైతుల పరిస్థితి ఏపీలో అరణ్య రోదనగా మారిందన్నారు మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు. జగన్ వస్తున్నారనే మొన్న ప్రెస్ మీట్ పెట్టి హడావుడి చేశారని, తర్వాత.. కొనుగోళ్లు జరగలేదని విమర్శించారు. కంపెనీలు సిండికేట్‌గా మారి.. రైతుల్ని మోసగిస్తున్నాయని చెప్పారు కారుమూరి. అంచనాలకు మించి నల్లబర్లీ పంటను పండించడంతోనే పొగాకు కొనుగోళ్లలో ఇబ్బందులు ఏర్పడ్డాయని ప్రభుత్వం చెబుతోంది. రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలని సూచనలు చేస్తుంది.

# మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత, ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది. మస్క్.. మా దేశానికి రండి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తీవ్ర విభేదాలు ఏర్పడిన క్రమంలో ఎలాన్ మస్క్‌కు రష్యా ఒక ఆఫర్ ఇచ్చింది. కావాలనుకుంటే మస్క్ తమ దేశంలో రాజకీయ ఆశ్రయం పొందవచ్చునని రష్యన్ చట్టసభ సభ్యుడు, అంతర్జాతీయ వ్యవహారాలపై స్టేట్ డుమా కమిటీ (రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ( మొదటి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి నోవికోవ్ ఆహ్వానించారని రష్యాన్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

# ప్రాణాలు తీస్తున్న డస్టింగ్ చాలెంజ్

**అమెరికాలో 19 ఏండ్ల యువతి మృతి**



**వాషింగ్టన్:** ఇండ్లల్లో వినియోగించే క్లీనర్స్ వాసన పీల్చే 'డస్టింగ్ చాలెంజ్' పలువురి ప్రాణాలు తీస్తున్నది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడం కోసం అమెరికాలో ఈ డస్టింగ్ చాలెంజ్ ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు అమెరికాలో 19 ఏండ్ల యువతి రెన్నా రూర్కీ ప్రాణాలు కోల్పోయింది. కీ బోర్డు క్లీనర్ వాసన పీల్చిన రూర్కీ కార్డియాక్ అరెస్టుకు గురైంది. తల్లిదండ్రులు ఆమెను హుటాహుటిన దవాఖానకు తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు చికిత్స చేసినప్పటికీ..ఆమె ప్రాణాలు నిలువలేదు.

# అక్రమ వలసదారులపై దాడులు



**లాస్ ఏంజెలెస్**:తమ దేశంలో తిష్ట వేసిన అక్రమ వలసదారులను ఎలాగైనా దేశం నుంచి బహిష్కరించాలని కృత నిశ్చయంతో ఉన్న ట్రంప్ ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. లాస్ ఏంజెలెస్‌లో అక్రమ వలసదారులపై ఫెడరల్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడులు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. ఈ దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం నగరమంతా నిరసనల తో హోరెత్తింది. ఈ క్రమంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాటలు, వాగ్వాదాలు చేటు చేసుకోవడంతో వారిని చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్, పెప్పర్ స్ప్రే, ఫ్లాష్ బ్యాంగ్ గ్రనేడ్‌లను ప్రయోగించారు. నగరంలోని ఫ్యాషన్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఒక వస్త్ర వ్యాపారిపై శుక్రవారం మధ్యాహ్నం ఫెడరల్ అధికారులు ఆకస్మిక దాడి చేసి 44 మంది ఉద్యోగులను నిర్బంధించారు. ఈ వార్త నగరమంతా వ్యాపించడంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్షం అలర్ట్.. ఓ వైపు చిటపట చినుకులు.. మరోవైపు భగభగ..!



దక్షిణ మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పశ్చిమ, వాయువ్య దిశల గాలులు వీస్తున్నాయి. ఈ రోజు తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో..హైదరాబాద్, జూన్ 8: ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు.. తెలుగు రాష్ట్రాల్లో చిత్ర విచిత్ర వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర అంతరగత కర్ణాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి బలహీనపడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పశ్చిమ, వాయువ్య దిశల గాలులు వీస్తున్నాయి. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక రాగాల రెండు రోజులలో స్వల్పంగా ఉష్ణోగ్రతలు పెరగున్నట్లు తెలిపింది. ఈ రోజు గరిష్టంగా ఖమ్మంలో 41, కనిష్టంగా మహబూబ్ నగర్‌లో 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీలో ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఆదివారం అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ప్రకాశం, పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరన కేంద్రం తెలిపింది. నేడు ఉక్కపోతతో పాటు గరిష్టంగా 40-41డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే అవకాశం ఉంది. శనివారం కావలిలో అత్యధికంగా 41.1, గన్నవరంలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నెల్లూరులో 40.8, బాపట్లలో 40.5, ఒంగోలులో 40.3 ఉష్ణోగ్రతలు నమోదైనాయి. కర్నూలులో 11మి.మీ, తిరుపతిలో 3, ఒంగోలులో 3, విజయవాడ, తునిలో 2, కాకినాడలో 1.మి.మీ చొప్పున వర్షపాతం నమోదు..

# బొప్పాపూర్‌లో విష జ్వరంతో చిన్నారి మృతి..

## 6 వేల జనాభాకు ఇద్దరే ఆశావర్కర్లు

**ఎల్లారెడ్డిపేట, జూన్ 8 :** బొప్పాపూర్‌కు చెందిన మోతుకు రామచంద్రం-రవళి దంపతుల కూతురు హిమాన్షి(4) విషజ్వరం బారిన పడి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, మృతి చెందిన చిన్నారి బంధువులు అందించిన వివరాల ప్రకారం రామచంద్రం-రవళి దంపతులకు అను(6), హిమాన్షి(4) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రామచంద్రం బతుకుదెరువు నిమిత్తం గల్ఫ్ బాటపట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రామచంద్రం చిన్న కూతురు హిమాన్షికి శుక్రవారం రాత్రి జ్వరం రావడంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స చేయించి ఇంటికి తెచ్చారు. శనివారం రోజంతా బాగానే ఉన్నప్పటికీ రాత్రి విచిత్రంగా ప్రవర్తించడం మొదలు పెట్టింది. దీంతోపాటు జ్వరం ఉందని గమనించి చిన్నారిని తల్లి మరోమారు సిరిసిల్లకు చికిత్స కోసం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే ఫిట్స్?వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కొద్దిసేపటికే చిన్నారి మృతి చెందిందని వైద్య సిబ్బంది తెలుపడంతో చిన్నారి తల్లి రోదనలు మిన్నంటాయి. ఫ్రీజర్‌లో చిన్నారి బాడీ..చిన్నారి మృతి చెందిన సమాచారంతో ఆమె తండ్రి రామచంద్రం గల్ఫ్ నుంచి రావడానికి సమయం పడుతుందని బాడీ ఫ్రీజర్ లో ఉంచారు కాగా విషజ్వరం బారిన పడి చిన్నారి మృతి చెందిన ఘటనతో ఆశావర్కర్లు గ్రామంలో సర్వే చేపట్టారు. కాగా బొప్పాపూర్‌లో ఆరువేల జనాభా ఉండగా కేవలం ఇద్దరు ఆశావర్కర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యి జనాభాకు ఒక్క ఆశావర్కర్ ఉండాలి. గతంలో ముగ్గురు ఆశావర్కర్లు ఉండగా.. ఒక ఆశావర్కర్ అనారోగ్యం కారణంగా పని మానేసింది. ఆమె స్థానంలో మరొకరని నియమించే వెసులుబాటు లేకపోవడంతో ఇద్దరు ఆశావర్కర్లు ఆరువేల జనాభా వివరాలు తీసుకుంటున్నారు.

## ఆదివారం జరిగే కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్**



**షాద్ నగర్ జూన్08:**విద్యా రంగంలో అనుభవం ఉన్న, సామాజిక న్యాయంపై నిబద్ధత కలిగిన నాయకుడిని మంత్రిగా నియమించాలి విద్యాశాఖ బడ్జెట్ వినియోగం, కార్యక్ర మాల అమలులో పారదర్శకతను నిర్ధారించడానికి మంత్రి నిరంతరం పర్యవేక్షించాలి తెలంగాణ కేబినెట్ విస్తరణలో విద్యాశాఖ కేటాయింపు అవసరం తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు, జూన్ 8, 2025న జరగబోయే కేబినెట్ విస్తరణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక అంశంగా మారింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, గత 15 నెలలుగా విద్యా శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకుండా,ఈ శాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహి స్తున్నారు.ఈ నేపథ్యంలో, కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని కేటాయిం చాలనే డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్రం యొక్క భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియామకం రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాక, సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. ఈ రోజు జరిగే కేబినెట్ విస్తరణలో విద్యాశాఖ కేటాయింపు ఒక సానుకూల అడుగుగా ఉంటుందని ఆశిద్దాం.ద

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించిన

**తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్**



**షాద్ నగర్ జూన్ 08:**మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు" కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బిఆర్ఎస్ పార్టీ జి విజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని జి విజయ్ కుమార్ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు జి విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించరు.

## విష్ణు కుమార్ రెడ్డికి గ్లోబల్ పీస్ ఇంటర్నేషనల్ అవార్డు



**ఆచంట నియోజకవర్గం,** పెనుమంట్ర మండలంలోని వనంపల్లి గ్రామానికి చెందిన సత్తి విష్ణు కుమార్ రెడ్డి కి ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ 9 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా గ్లోబల్ పీస్ ఇంటర్నేషనల్ అవార్డును ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ కె చక్రవర్తి సోషల్ మీడియా ద్వారా పంపించారు. విష్ణు కుమార్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తనయ హర్షితా రెడ్డికి ఈ అవార్డుల ను (మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డా. సాక రాజు ఎంపిక చేసి ఈ అవార్డులను అందించారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**టిడిపి మహిళా అధ్యక్షురాలు రాధాదేవి డిమాండ్**



**ఆచంట నియోజకవర్గం,** అమరావతి రాజధాని పై సాక్షి మీడియా విషం కక్కుతుందని తెలుగుదేశం పార్టీ పెనుమంట్ర మండల టీడీపీ మహిళ అధ్యక్షురాలు భూపతి రాజు రాధాదేవి ఆరోపిం చారు. పెనుమంట్రలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాక్షి టీవీ ఇంటర్వ్యూలో కొమ్మినేని శ్రీనివాస్ జర్నలిస్ట్ కృష్ణంరాజు అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలను ఆమె ఖండించారు. సాక్షి టెలివిజన్ అమరావతి మహిళల పై అది వేశ్యల రాజధానిగా వర్ణించటం మహిళలను అవమానించడ మేనని అన్నారు. అమరావతి రాజధాని మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే సాక్షి టెలివిజన్ ప్రసారాలను నిలుపుదల చేయాలని కోరారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజులపై తక్షణమే మహిళలను అవమాని పరిచిన సంఘటనపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. అమరావతి రాజధాని కోసం మహిళలు రైతులు పాదయాత్రగా విజయనగరం అరసవల్లి వెళుతూ ఉంటే వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అనుచితంగా పోలీసులతో దాడులు చేయటం జరిగిందని గుర్తు చేశారు. వైసీపీ నాయకులకు సాక్షి మీడియాకు మహిళలపై మంచి అభిప్రాయం లేదని ఈ సంఘటనలు గుర్తు చేసుకున్నాయని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ప్రసారం చేసిన మాధ్యమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## డా,, వాకిట శ్రీహరి కి మంత్రి పదవి రావడంతో సంబరాలు చేసుకున్న కుటుంబ సభ్యులు




**నారాయణపేట్ జిల్లా /** మక్తల్ ఎమ్మెల్యే డా,,వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి రావడంతో నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద మంత్రి గారి కుటుంబీకుల సంబరాలు. కాగ మంత్రి గారి తల్లి రాములమ్మ.వీరి తల్లి శివమ్మ స్వస్థలం నారాయణపేట గొడుగుగేరి. అంటే మంత్రి అమ్మమ్మ ఊరు కావడం తో సంబరాలు చేసుకున్నారు.

## ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా బాబన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత సీన్ ఉందో కేవలం రెండేళ్లలోనే రాష్ట ప్రజలు చూసేసారు**
**సలహాకు, విమర్శకు తేడా తెల్వని మీకు ఎంత అవగాహన ఉందో తెలుస్తుంది**
**మేం మాట్లాడింది ఎక్కడుంది, మీరు మాట్లాడింది ఎక్కడుంది.**
**అన్న కట్టుకుంట వస్తుండు, తమ్ముళ్లు తన్నుకుంటూ పోతుండ్రు.**
**మీ వాళ్ళతో జాగ్రత్త శంకరన్న**
**మీకు ప్రెస్ మీట్ పెట్టడంలో ఉన్న ఉత్సాహం "మౌనిక" ను పలకరించడంలో మాత్రం లేకపాయే**
**నమస్కారానికి నమస్కారం సంస్కారం**
**బాబయ్య ఎమ్మెల్యే ని ఏమని విమర్శించారో బయట పెట్టాలి**
**ఒక సీనియర్ నాయకుడిని ఏకవచనంతో సంబోధించారు, అదీ మీకున్న సంస్కారము**



**షాద్ నగర్ జూన్08:** సలహాకు, విమర్శకు ఏ మాత్రం తేడా తెలియని కాంగ్రెస్ నాయకులు అందె బాబయ్య ని విమర్శించడమా..! బాబయ్య రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం, ఆయన రాజకీయ జీవితం ప్రారంభించినప్పుడు బహుశా మీలో కొంతమంది పుట్టే ఉండరు, నిజంగా మీ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరితే మా %దీక్షా% వాళ్ళ ఊర్ల మీద పడి తిరిగే పరిస్థితి ఎందుకొస్తుంది, ప్రజల కోసం ఎన్ని ఊర్లైన తిరుగుతాం ఎంత దూరమైనా వెళ్తాం, ఆరు గ్యారంటీల అమలు విషయంలో ఇంకా ప్రజల్ని మోసం చేస్తూ "మేకపోతు గాంభీర్యాన్నీ" అవలంబిస్తున్నది మీరు కదా..! వాటిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా..! సంవత్సర నర కాలమవుతుంది సర్పంచులు లేక ఎన్నికలు నిర్వహించడం చేతకాక గ్రామాల్లో పాలన అస్తవ్యస్తమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మీకు "దున్నపోతు మీద వాన పడ్డట్టు" కూడా లేదు మీరా మా నాయకున్ని విమర్శించేది, మీరన్నది నిజమే నిజంగానే తెలంగాణలో మీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ఏ పని పాట లేక ఇల్లు గడవడమే ఇబ్బందిగా మారింది.ఒక ముదిరాజ్ బిడ్డగా చెట్టు పేరు చెప్పి కాయలు, పండ్లు అమ్ముకుంటాం అదీ మా వృత్తి ధర్మం, కానీ మీ కాంగ్రెస్ నాయకులు మాత్రం ఆ పండ్లు ఇచ్చిన చెట్టును వేర్లతో సహ అమ్మేస్తారు. ప్రతి ఊరిలో ఎంత మంది "మౌనిక" లాంటి బాధితులు ఉన్నారో? వాస్తవాలు త్వరలోనే బయటపడతాయి, బాబయ్య తన హయంలో నిరుపేదలకు ఎన్ని ఇల్లు కట్టించారో 30 ఏళ్లు వెనక్కి వెళ్లి చూస్తే తెలుస్తుంది, లేక పోతే సిఎం నీ అడగండి, ఇంకా మీరు ఇచ్చిన 150 ఇల్ల ప్రతి లబ్ధిదారుల జాబితా వివరాలు గ్రామపంచాయతీలో పెట్టాలి, లేకపోతే ఈ పథకం కూడా తప్పుల తడకే అని తమ నాయకుడు పై వచ్చిన ప్రతి విమర్శకు గట్టిగా సమాధానం చెప్పిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు మరియు రామేశ్వరం, రాయికల్ బూత్ అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి ఘటనపై బీజేపీ ఆగ్రహం

**గుడి ముందు ధర్నాకు కూర్చున్న అందే బాబయ్య**
**దుండగుల వెనుక ఉన్న కుట్రదారులను కూడా పోలీసులు గుర్తించాలి**

**షాద్ నగర్ జూన్08:** ఆదివారం ఉదయం బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య, హనుమాన్ గుడి ముందు బైఠక చేసి తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. మీడియా తో మాట్లాడుతూ ఆయన ఆగ్రహంతో ఇలా అన్నారు:"ఇది కేవలం ఒక గుడిపై దాడి కాదు ఇది హిందూ మనసుల మీద దాడి!గుడిలో గోమాంసం వేయడమేంటి? ఎంత దిగజారిన స్థాయికి వెళ్ళారు వీళ్ళు?ఇది ఏదో ఒక దుండగుడి పని కాదు. వీటి వెనక ఎవరు ఉన్నారో బయటపెట్టాలి%ౌ% రాజకీయ భద్రత, మత విద్వేషం రెచ్చగొట్టే కుట్రను చంపకుండా వదలొద్దు!హనుమంతుడి గుడి ముందు ఆందోళన చేయడం మాకు బాధగా ఉంది కానీ దోషుల్ని బయట పెట్టేవరకు బీజేపీ ఊరుకోదు మతభావాల్ని చించేందుకు ప్రయత్నించే దుర్మార్గుల్ని ప్రజలు క్షమించరు బీజేపీ బహిరంగ హెచ్చరిక ఇస్తోంది – దుండగులను వదిలిపెట్టేది లేదు అని వారు అన్నారు ప్రజలు "జై శ్రీరాం" నినాదాలతో హనుమాన్ గుడి ప్రాంగణాన్ని యాత్ర స్థలంగా మార్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కాలనీ వాసులు మన్నే రంజిత్, దనరజ్, టైలర్ రమేష్, అశోక్, పసులోటి శ్రావణ్, వెంకటేష్ , యాదగిరి,లక్ష్మణ్, గుడాల రమేష్, ధనరాజ్, సాయి వంశీ, క్యామ నరేష్, ప్రశాంత్, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు. జిల్లా ఎస్పీ: యోగేష్ గౌతమ్ ఐపియస్

**-మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి**

**నారాయణపేట్ జిల్లా / :**ప్రజల సొమ్ము దోచు కోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు.



ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహిం చాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతా రు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## చదువు జీవితాన్ని వెలిగించే దీపం

**గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు**
**విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిది**
**డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**చదువు జీవితాన్ని వెలిగించే దీపమని గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని గ్రంథాలయం అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిదని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంథాలయం నందు సీనియర్ సిటిజన్స్ విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువ చేసే సాధారణ వేడి చల్లని త్రాగునీరు అందించే వాటర్ కూలర్ ను జిల్లా గ్రంథాలయానికి డి.ఎస్.పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చదువు జీవితాలనివెలిగించే చక్కటి దీపం అని సామాన్య కుటుంబాన్ని సంపన్న కుటుంబంగా తీర్చిదిద్దుతుందని ఆయన అన్నారు.కష్టపడి ఇబ్బందులను ఓర్చు కుని మంచిగా చదువుకున్న వారు నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని చెప్పారు.నేటి రోజుల్లో చదువుకునేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో వీధి దీపాలు కిరోసిన్ లాంతర్ల



ముందు కూర్చుని చదువులు సాగించారని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివిన నాడు లక్ష్యం సహకారం అవుతుందని కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు.గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు వంటివనీ వాటిని సద్వినియోగం చేసుకొని మంచి వాతావర ణంలో చదువు కోవాలని సూచించారు.గ్రంథాలయాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తుందని మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమకు వచ్చే నెలవారి పింఛన్లలో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు



గ్రంథాలయాల్లో ఉన్న అవసరాలను గుర్తించి వాటిని సమకూ ర్చేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బ్రతుకులను బంగారు మయంగా మలుచుకోవాలని మన ప్రవర్తన ఆధారం గానే జీవితా లు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి.మణి మృదు ల సీనియర్ సిటిజెన్ సభ్యులు ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు సెక్రటరీ సురేష్ కుమార్ ట్రెజరర్ ధర్మరాజు కేశవరావు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డీఎస్పీ రెహమాన్ సిపిఐ నేత సాబీర్ సేవలు అభినందనీయం

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**పలువురికి ఘన సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**పవిత్రమైన బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషాని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ శాలువాలతో పూలదండలతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ డీఎస్పీ రహమాన్కి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వృత్తిపరమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పేదవారికి బడుగు బలహీన వర్గాల వారికి న్యాయాన్ని అందిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. అటువంటి శక్తి సామర్థ్యాలను ఆ అల్లా ఎప్పటికీ ప్రసాదించాలని మన అన్న



దమ్ముల అనుబంధం ఎప్పటికీ వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లుగా ఉద్ఘాటించారు.డిఎస్పి రెహమాన్ స్పందిస్తూ ఆచార్య డాక్టర్ మద్దెల తనకు మంచి సోదరుడి లాంటివాడని వారి ఆకాంక్ష మేర కు తప్పకుండా పనిచేస్తానని ఈ ఆత్మీయ సత్కారానికి అభినం దనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆత్మీయ



అభినందన కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు ఒకటవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మూడవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ సాబీర్ పాషా మాతృమూర్తి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బాలప్పకు చేయూతనిస్తాం: రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట్ జిల్లా /** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బాలప్ప షుగర్ వ్యాధి కారణంగా రెండు కాళ్లను కోల్పోయారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి వారి నివాసానికి వెళ్లి బాలప్పను ఆదివారం పరామర్శించారు. త్వరలోనే ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తామని రాజ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహనాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, కృష్ణ యాదవ్, నందకుమార్, వై.సంతోష్, వెంకటరావు, చామకూర నగేష్ గ్రామస్తులు రాజప్ప గౌడ్ తదితరులు ఉన్నారు.

## వర్షానికి కూలిన పూరి గుడిసె



**మద్దూరు, (జూన్ 08) :** శనివారం రాత్రి కురిసిన వర్షానికి మద్దూరు మండలం ఖాజీపురం గ్రామంలో పూరిగుడిసె నేలమట్టమైంది. నిరుపేద కుటుంబానికి చెందిన బండమీది బాబమ్మ భర్త కీ.శే రాజు గత 20 సంవత్సరాల నుండి ఇదే పూరి గుడిసెలో తన ఇద్దరు పిల్లలతో నివాసం కొనసాగిస్తూ ఉండేది. ఉన్న గుడిసె కూడా కూలిపోవడంతో రోడ్డుమీద పడ్డామని కన్నీటిపర్యంతమైంది. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు పాలైన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు.

## స్వేరో జిల్లా అధ్యక్షుడిగా లీడర్ శ్రీను



**జూన్ 8 తలకొండ పల్లి :** మహబూబ్నగర్ జిల్లా Sc కమ్యూనిటీ హాల్ లో ఆదివారం నాడు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో లీడర్ శీను స్వేరో.ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గత 8సంవత్సరాలుగా మండలాలలో నియో జకవర్గంలో జిల్లా స్థాయిలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి స్వేరో బలోపేతానికి కృషి చేయడం జరిగిందని పేద విద్యార్థులను గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాయించి వారికి సీట్లు వచ్చేలా కృషి చేసారు అని కష్టపడే వారికి గుర్తింపు కచ్చితంగా ఉంటుందని బోడ వెంకటేష్ అన్నారు. లీడర్ శ్రీను మాట్లాడుతూ స్వేరో నెట్వర్క్ బలోపేతానికి కృషి చేస్తానని పేద విద్యార్థు లకు వారి తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కలిగించి ఉన్నత చదువులు చదివే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నాగరాజు, ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, ట్రెజరర్ కేశవులు గా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వై నర్సింహులు ని ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా బిజెపి పార్టీ యువ నాయకుడు ఘనోజు శరత్ జన్మదిన వేడుకలు



**జూన్ 8 తలకొండ పల్లి:**రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు గనోజు శరత్ జన్మదిన వేడు కలు బిజెపి పార్టీ ఆద్వర్యం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. మండల జర్నల్ సెక్రటరీ పల్లెమోని సుదర్శన్.. బిజెపి సీనియర్ నాయకుడు క్యాత్రమోని శ్రీను. వెంకటయ్య. బిజెపి గ్రామ అద్యక్షుడు కల్వకోలు యాదగిరి. బీజేపీ మాజీ గ్రామ అద్యక్షుడు శేఖర్. వినయ్.. కటికెల రాజు. ఇస్మార్ట్ శంకర్. అఖిల్. పవన్. మణికంఠ. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇవ్వడం పట్ల హర్షం

**బోల్లయాదగిరి ముదిరాజ్**
**ముదిరాజ్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు**



**జూన్ 8 తలకొండ పల్లి :**ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కుమంత్రి పదవి ఇవ్వడం పట్ల తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మండల మాజీ అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.... ముదిరాజ్ సామాజిక వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారిగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అదేవిధంగా నేడు మంత్రి పదవి ఇవ్వడం పట్ల ముదిరాజ్ సామాజిక వర్గంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రేమ ఉందని అన్నారు. అదేవిధంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్, అట్లూరి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లా గురించి పోలీస్ శాఖకు సహకరించాలి

**డ్రగ్స్ ని తరిమికొడదాం**
**యువతని కాపాడుకుందాం**
**మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్**

**సిద్దిపేట :** ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడం గారు మాట్లాడుతూలి జిల్లా వ్యాప్తంగా పట్టణాలలో గ్రామాలలో అనుమానాస్పద ప్రదేశాలలో మత్తు పదార్థాలను గుర్తించే శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక పోలీస్ అధికారులతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువత ను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసు కోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం ఆసనం చేసుకోకూడదన్నారు.ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.గంజాయి డ్రగ్స్ ఇతర పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు

**డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు**

డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ

**ఆరోగ్య నష్టం**

మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.

**సామాజిక నష్టం**

డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవు తాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది

**ఆర్థిక నష్టం**

డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు



కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.

**చట్టపరమైన నష్టం**

డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.

**ఆత్మహత్య వాంఛ**

ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక శారీరకంగా ఒత్తిడికి గురై ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. అలాంటి వారికి జిల్లా కేంద్రంలో డ్రగ్స్ ఎడక్షన్ సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందన్నరు.

# వెల్దేవి గ్రామంలో సొంత భారత.. స్వేచ్ఛభారతినా..ప్రభుత్వం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను సొంత పనులకు వాడుకుంటున్న డ్రైవర్

**అడ్డగూడూరు:**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న చెత్త టాక్టర్ డ్రైవర్ తిరుమలేష్ తన సొంత పనులకు ప్రభుత్వ వాహనాన్ని వాడు కుంటున్న దృశ్యం వివరాల్లోకి వెళితే వెల్దేవి గ్రామపంచాయతీ గ్రామంలోని చెత్తను సేకరించడానికి 10 సంవత్సరాల పాటు పరిపాలించిన గత టిఆర్ఎస్ ప్రభుత్వంచే చెలామణి అవుతున్న చిలుకూరి తిరుమలేశ్ తండ్రి సత్తయ్య అదే ధోరణికి అలవాటు పడ్డ డ్రైవర్ ప్రభుత్వం వాహనం అని కూడా చూడకుండా గ్రామ ప్రజల కనులు కప్పి తన సొంత పనులకు వినియోగిస్తున్నడని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఇదే విషయాన్ని పంచాయతీ సెక్రెటరీకి తెలుపగా సెక్రటరీ ఇచ్చిన వివరణ ఎలా ఉంది. గ్రామంలో అభివృద్ధి కొరకు వాడుకోవచ్చని సెక్రెటరీ మౌనిక తెలిపారు.గత మే నెలలో 100 రోజుల ఉపాధి హామీ కూలీలతో కరువు పని వెల్దేవి చెరువులో పూడిక తీసిన రేగడు మట్టి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెరువు మట్టిని



ట్రాక్టర్ లో పోసుకొని మానయాకుంట రోడ్డుకు వెళ్లిన దృశ్యం గ్రామస్తులు గమనిం చారని తెలిపారు.వెల్దేవి ట్రాక్టర్ ప్రైవేటు వ్యక్తులతో సహా మట్టిని నింపుకపోయి గ్రామంలో ఉన్న ట్రాక్టర్ ఓనర్లు వారికి ఇష్టం వచ్చిన వారి పొలాల్లో వెయ్యడం జరిగింది. ఆదివారం తెలిసిన వివరాల ప్రకారం గ్రామపంచాయతీ డ్రైవర్ గా పనిచేస్తున్న తిరుమలేశు తన సొంత పనులకు ట్రాక్టర్ ను వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పుకొచ్చారు.ఇదే విషయాన్ని మండల ఎంపిడిఓ శంకరయ్యకి తెలియజేయడానికి ఆదివారం రోజు 12 గంటల నుండి 2గంటల వరకు ఫోన్ చేసినా ఎత్తకపోవడం వల్ల ప్రభుత్వ ఆఫీసులకు సెలవు దినం కావడం వల్ల పలుమార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడం ఎంపీడీవో శంకరయ్య రెండు గంటలకు ఫోన్ చెయ్ ఫోన్ చేస్తే ఒక్కసారి లిఫ్ట్ చేసి విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అది ఏంటిది అంటే ప్రభుత్వం వాహనంలో సొంతగా వాడుకోవడానికి వీల్లేదని గ్రామపంచా యతీ సెక్రెటరీ మౌనిక, ఎంపీడీవో శంకరయ్య అన్నారు. అతనిపై,విధులను ద్రోయునియుగం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వెల్దేవి గ్రామస్తులు కోరుతున్నారు.

# నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవాలు

**షాద్ నగర్ జూన్08:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో శివ మారుతి దేవాలయంలో నృత్యాంజలి కూచిపూడి భరత నాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో కూచిపూడి , భరతనాట్యం వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు..ఈ శిబిరం గత 41 రోజులుగా వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ముగింపు సందర్భంగా నాట్య గురువు సరోజా చంద్రలేఖ మరియు స్థానిక కూచిపూడి గురువైన రాగ్ని శర్మ ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్యన శిక్షణ పొందిన చిన్నారుల చేత నృత్యా రూపాలను చూపర్లను మంత్రముగ్ధుల ను చేసింది. మొత్తం 60 కళా రూపాలను ప్రదర్శించారు. వేసవి శిక్షణా లో పాల్గొన్న వారికి మెమెంటో,పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి అతిథులు గా దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రముఖ పౌల్ట్రీ వ్యాపార వేత్త పాతూరి వెంకటరావు ,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు రమేష్,టీవీ రంగయ్య, రంగ నాథం, చెంది మహేందర్ రెడ్డి, ఠాగూర్ స్కూల్ వ్యవస్థాపకులు ఎన్ కె రాజేంద్రప్రసాద్, రిటైర్ డిప్యూటీ ఎమ్మార్వో రామారావు,



కార్మిక నేత పినపాక ప్రభాకర్, శివ మాస్టర్, వ్యాఖ్యాతగా హరీష్ శర్మ పాలుపంచుకున్నారు..ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..సంప్రదాయ కళలు అయిన కూచిపూడి, భరత నాట్యం లాంటి వాటిని కాపాడే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్య క్రమ నిర్వాహులను ప్రత్యేకంగా అభినందించారు. శివ మారుతి దేవాలయంలో పురోహితులుగా ఉన్న రవి శర్మ తన కుమార్తె రాగిని శర్మ కు ఈ నాట్యాన్ని నేర్పి ఎన్ని అవార్డులు అందుకున్న రాగిని ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించటం సంతోష దాయ కం అన్నారు..ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని రాగిణికి వెన్ను దన్నుగా ఉండి ఆర్థికంగా కోడా భరించిన రవిశర్మాకు అభినం దనలు తెలిపారు..అనంతరం రవిశర్మ దంప తులు అతిథులను సన్మానించారు...రాగిని శర్మను అతిథులు గణాంగా సత్కరించ డం జరిగింది..కార్యక్రమం ముగిసిన తరువాత అందరికీ రవి శర్మ దంపతులు ఆల్పా హారాణి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారం వారం కూచిపూడి భరతనాట్యం క్లాసులు ఉంటాయని రాగిణి శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కలలను ప్రోత్సహించే ఉద్దేశం చేతనే ఇలాంటి కార్యక్రమాలను ముందు మరిన్ని ఏర్పాటు చేస్తామని రాగ్ని శర్మ పేర్కొన్నారు.

# ఆ ఆలయంలోని శివలింగం కింద 18 అడుగుల లోతులో విలువైన నిధి.. రుషులు, దైవిక శక్తుల కాపలాతో..

మన దేశంలో అనేక రహస్యమైన ఆలయాలున్నాయి.నేటికీ ఆధునిక విజ్ఞానం కూడా ఆ రహస్యాలను ఛేధించలేకపోయింది. అటువంటి ఆలయంలో ఒకటి మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో ఉంది. వాస్తవంగా ఖజురహో అంటే ముందుగా అందరికీ అక్కడ శిల్పకళా సంపద గుర్తుకొస్తుంది. ఇక్కడ దేవాలయాల్లోని వాస్తుశిల్పం,శిల్పకళకు మాత్రమే కాదు మర్మమైన సంఘటనలకు కూడా ప్రసిద్ధి చెందాయి. అందులో ఒకటి రహస్యాన్ని దాచుకున్న శివలింగం.భారతదేశం దాని పురాతన సంస్కృతి, మర్మమైన దేవాలయాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అటువంటి అద్భుతమైన, మర్మమైన ఆలయం మధ్యప్రదేశ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన ఖజురహోలో ఉన్న మాతంగేశ్వర మహాదేవ ఆలయం. ఈ ఆలయం దాని కళాత్మక నిర్మాణంతో మాత్రమే కాదు ఒక ప్రత్యేకమైన పురాణ కథకు కూడా ప్రసిద్ధి చెందింది.ఈ ఆలయంలో ప్రతిష్ఠించబడిన శివ లింగం ఎత్తు ప్రతి సంవత్సరం కొద్దిగా పెరుగుతుందని నమ్ము తారు. ఇది మాత్రమే కాదు.. స్థానిక ప్రజల నమ్మకాల ప్రకారం.. ప్రపంచంలోని అతిపెద్ద రహస్యం ఈ శివలింగం క్రింద కేవలం 18 అడుగుల లోతులో ప్రతిష్టించబడింది. ఈ ఆలయం శతాబ్దాలుగా ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. ఖజు రాహోలోని పశ్చిమ దేవాలయాల సమూహానికి సమీపంలో ఉన్న మాతంగే శ్వర మహాదేవ ఆలయం ఇతర దేవాలయాలతో పోలిస్తే భిన్నమై న గుర్తింపును కలిగి ఉంది. ఈ ఆలయాన్ని సంద ర్శించేందుకు ప్రతిరోజూ భారీ సంఖ్యలో భక్తులు శివుని దర్శనం చేసుకోవడాని కి వస్తారు. ఈ ఆలయం ప్రశాంతతో.. ఆధ్యాత్మిక వాతావరణం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక శాంతినిస్తుంది.ప్రతి సంవత్సరం పెరుగుతున్న శివలింగం ఎత్తు మాతంగేశ్వర మహాదేవ ఆలయం గురించి అత్యంత అద్భుతమైన విషయం ఏమిటంటే.. ఇక్కడ ప్రతిష్టించబడిన శివలింగం ఎత్తు ప్రతి సంవత్సరం ఒక పుట్టు మచ్చ అంత పెరుగుతుందని బలంగా నమ్ముతారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ నమ్మకం గురించి అనేక చర్చలు జరుగు తున్నాయి. కొంతమంది దీనిని దైవిక ఘటన.. ఇది అద్భుతం అని భావిస్తారు. మరికొందరు దీనిని భౌగోళిక కారణాలతో అనుసంధానిస్తారు. అయినప్పటికీ..ఈ వాదన ఇప్పటివరకు శాస్త్రీయంగా ధృవీకరించబడలేదు.అయితే స్థానిక ప్రజల అచం చలమైన విశ్వాసం ఈ ఆలయ వైభవాన్ని మరింత పెంచుతుంది .ప్రస్తుతం ఈ శివలింగం దాదాపు తొమ్మిది అడుగుల ఎత్తు ఉందని.. భూమి నుంచి 18 అడుగుల ఎత్తుకు చేరుకున్నప్పుడు ఈ యుగం ముగిసిపోతుందని నమ్ముతారు. ఈ పురాణ కథ ఈ ఆలయాన్ని మరింత ప్రసిద్ధిగాంచే విధంగా చేసింది. నిరంతరం భక్తులను ఆశ్చర్యపరుస్తుంది.ప్రపంచంలోని అతిపెద్ద రహస్యం 18 అడుగుల దిగువన దాగి ఉందా?ఈ ఆలయానికి సంబం ధించిన మరో ఆసక్తికరమైన కథ ఏమిటం టే.. ప్రపంచంలోని అతిపెద్ద రహస్యం ఈ శివలింగం క్రింద కేవలం 18 అడుగుల లోతులో ఉందని ఓ నమ్మకం.ఈ రహస్యం గురించి అనేక ఊహాగానాలు ఉన్నాయి. కొంతమంది ఇక్కడ విలువైన నిధి దాగి ఉందని నమ్ముతారు, మరికొందరు దీనిని కొంత రహస్య జ్ఞానం లేదా సాంకేతికతతో అనుబంధి స్తారు.ఈ వాదనకు ఖచ్చితమైన ఆధారాలు అందుబాటులో లేనప్పటికీ,ఈ కథ ఆలయ రహస్యాన్ని మరింత ఆసక్తిని కలిగించేదిగా చేస్తుంది. ఆసక్తిగల వ్యక్తులను ఆకర్షిస్తుంది.ఈ రహస్యం గురించి స్థానిక ప్రజలు అనేక కథలు చెబుతారు.ఈ విషయాలు ఒక తరం నుంచి మరొక తరానికి అందిస్తున్నారు. ఈ కథలు తరచుగా దైవిక శక్తులు,ఈ రహస్యాన్ని కాపాడుతున్న పురాతన ఋషుల గురించి ప్రస్తావన ఉంటుంది.ఆలయ చారిత్రక ప్రాముఖ్యత మాతంగేశ్వర మహాదేవ ఆలయ చారిత్రక ప్రా ముఖ్యత కూడా తక్కువేమీ కాదు.దీనిని 9-10 శతాబ్దంలో చందేలా పాలకులు నిర్మించారని నమ్ముతారు.ఈ ఆలయ నిర్మా ణం ఖజురాహోలోని ఇతర దేవాలయాల మాదిరిగానే నాగర్ శైలిలో నిర్మించబడింది. అయి తే దీని సరళత ఒక ప్రత్యేక గుర్తిం పును ఇస్తుంది.ఆలయ గర్భ గుడి ఒక పెద్ద శివలింగంతో అలం కరించబడింది.ఇది భక్తులకు భక్తి కేంద్రంగా ఉంది.మాతంగే శ్వర మహాదేవ ఆలయం ఖచ్చితంగా అద్భుతమైన,మర్మమైన ప్రదేశం.ఒక వైపు దీని చారిత్రక,కళాత్మక వారసత్వం ఈ ఆలయాన్ని ముఖ్యమైనది

# ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావును కలిసిన నాయకులు



**మద్నూర్: జూన్ 08,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ వర్గం ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతా రావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్సలు పొందు తున్న విషయం తెలిసిందే. అయితే చికిత్సల అనంతరం ఎమ్మెల్యేను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్బంగా ఆయనను కలిసేందుకు మద్నూర్ మండల సలాబత్పూర్ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, ఎమ్మెల్యేకు అత్యంత సన్నితుడైన సాయి పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులు రమేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, కొండ గంగాధర్, కొండ రాజు, బండి దత్తు, కుమ్మరి సచిన్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. అనంతంర ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వారు అడిగి తెలుసుకున్నారు. దీనికి ఎమ్మెల్యే ప్రతిస్పందిస్తూ.. తన ఆరోగ్యం పూర్తిగా కోలుకుందని తెలిపినట్లు సమాచారం...

## ఈదురు గాలులతో విరిగి రోడ్లపై పడ్డ చెట్లను :-ఎస్సై, విజయ్ కొండ, పోలీస్ సిబ్బంది తొలగింపు



**మద్నూర్: జూన్ 08,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ఆది వారం రోజునసాయంత్రం భారీగా ఈదురు గాలులు వీచాయి. ఉరుములు మెరుపులతో హడలెత్తించాయి. ఈదురు గాలులతో రోడ్ల పైన చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు సరఫరా కు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై అడ్డంగా పడ్డ చెట్లను తొలగించేందుకు ఎస్సై విజయ్ కొండ పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం వర్షం తక్కువ ఈదురు గాలులు ఉరుములు మెరుపులు ఎక్కువగా రావడంతో జనాలను భయ భ్రాంతులకు గురవుతున్నారు. మరోపక్క కరెంటుకు అంతరాయం ఏర్పడింది...

## కోనాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**చెన్నారావుపేట: 8 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఆదివారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన అలాగే లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ: నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకునేలా చూసుకోమన్నారు.ఈ కార్యక్రమంలో కోనాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెపు రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రాములు మాజీ ఉపసర్పంచ్ నరసింహా రాములు, ఉప్పునూతల లింగమూర్తి చారి, మండల కిసాన్సెల్ ఉపాధ్యక్షులు పురం మల్లయ్య, కళ్లెపు రవి, కుందే రవి, మైదం రాకేష్, బుర్ర అశోక్, తాండ్ర సుకుమార్, ఉప్పునూతల సుబ్రమణ్య చారి, ఈరా అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య మృతి



**చెన్నారావుపేట: 8 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,పాపయ్యపేట గ్రామానికి చెందిన కంచ కట్టయ్య మరణించారు. ప్రముఖ రచయిత ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య (76) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు.9 జూన్ సోమవారం రోజు మధ్యాహ్నం వారి స్వస్థలం చెన్నారావుపేట మండలంలో పాపయ్యపేటలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సతీమణి కంచ భారతి, ఆయన సోదరుడు కంచ ఐలయ్య, పిల్లలు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## అక్కలచెడ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన



**చెన్నారావుపేట: 8 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం అక్కలచెడ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, రాష్ట్ర నాయకులు శానబోయిన రాజకుమార్ ముదిరాజ్, నర్సంపేట మండల అధ్యక్షులు నూనె నర్సయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు హంస విజయ రామరాజు, దుగ్గొండి మండల అధ్యక్షులు పొన్నం రమేశ్, చెన్నారావుపేట మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు చింతకాయల నరేందర్ ముదిరాజ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. మొదటి రోజు కులస్తులు హెూమ పూజ నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు ముత్యం యాకయ్య ముదిరాజ్, పెద్దమ్మల రాజేందర్ ముదిరాజ్, ముత్యం వీరాస్వామి ముదిరాజ్, ముగ్దంపురం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు బోనగిరి స్వామి ముదిరాజ్, పెద్దమ్మ తల్లి విగ్రహ దాత తూటి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ ముదిరాజ్, గుడి కమిటీ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేసిన బసరత్ ఖాన్ ఖబర్దార్

**ఆ వ్యాఖ్యలు ఖండించిన బి ఆర్ ఎస్ నాయకులు, కొండ రామ్ ప్రసాద్.. గుండాజం, రౌడీ జం,దళితుల, అధికారులపై దాడులు,భూదందాలు,భూ కబ్జాలు మానుకోండి...**

**బెజ్జూర్:జూన్ 08,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంలోని మార్తిడిరాజలింగు స్వగృహంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కొండా రాం ప్రసాద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటుచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కోనప్ప అనుచరులు బాసరత్ ఖాన్, కొంతమంది చెంచాగాళ్లు కలిసి,మార్తిడిలో ఒక నేరాచరిత్ర గల వ్యక్తి బాసరత్ ఖాన్ స్వగృహంలో పత్రిక సమావేశం ఏర్పారచి ఇష్టమొచ్చినట్లు ఆర్ ఎస్పీ బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత పై అసభ్య పదజాలంతో దుషించుచుఅసత్య ఆరోపణలు చేసినందున ఆరోపణలను తీవ్రంగా బెజ్జూర్ మండలబి ఆర్ ఎస్ నాయకులు, కొండా రాం ప్రసాద్ ఆధ్వర్యంలోతీవ్రంగా ఖండిస్తూ రాజకీయంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ప్రవీణ్ కుమార్ ను విమర్శించే స్థాయి నిది కాదని గుర్తు చేస్తూ, నీవు సేవంత బాయిని మహిళను కిరోసిన్, పెట్రోల్ పోసి అర్ధ రాత్రి కలబెట్టిచంపినమానవ మృగానివి. నీకు మానవత్వం అసలే లేదని, గ్రామాలలో గొడవలు సృష్టించి రెవిన్యూ, పోలీస్ కేసులు పెట్టిస్తూ పంచాయతులు పేరట సొమ్ముచేసుకుంటూ అధికారు లతో కుమ్మక్కై, ఇసుక, మట్టి, మొరం కెనాల్ నుండి అక్రమ రవాణా చేస్తూ అన్ని అరాచకాలు, భూ కబ్జాలు, రియల్ ఏ స్టేట్, పోర్జరీ సంతకాలు, ఒకరి ఫొటో కు బదులు ఫొటో పెట్టి మోసం చేయడం, దళితుల కు వినకుంటే మూత్రం త్రాగించడం, రేషన్ బియ్యం అమ్ముకోవడం, ఇలా అనేక దందాలు చేస్తూ, మండల ప్రజలను, అధికారులను బెదిరిస్తు, కోట్లు సంపాదించడనీ, ఏద్దెవా చేశారు. కావుడే చిన్నాక భూమి విషయం లో అసలు



దొంగ బాసరత్ ఖాన్ నే నని, నిన్న సవాలు విసిరిన సందర్భంగా ఈ రోజు పత్రిక సమావేశం నీ కోసం పెట్టి నస్త పోతున్నామని నీలాంటి వాళ్ళ మండలం లానికి ఒకరు ఉండబట్టే కొన్నప్ప ఓడిపోయాడని అన్నారు. ఇదే కాదు నా వద్ద నా పక్కనే బాధితులు ఉన్నారు, బాసరత్ ఖాన్ నీవు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై అబండాలు, లేనిపోని అవస్తవాలు నిందలు చేసావు, మేము బాధితులతో సహాఆధారాలతో నీ చిట్టా మొత్తం విప్పి మీడియా ను ఆశ్రయించి వివరంగా జనం లోకి వెళ్తున్నామని, జనాలకు తెలియాలని, నీబారతం,బండారం పెట్టాలనే ఇలాంటి వారివల్ల నిరుపేద కుటుంబాలు నష్టం పోతున్నారని, వీరి ఇంటి పక్కవాల్లు ఇంత కష్ట పడ్డ పూరి గుడిసె, ఇతనికి 10సంవత్సరల కు కోట్లు ఎలా సంపాదించాడు,? బాసరత్ ఖాన్ అనుచరులవల్ల, బెదికలా పాపయ్య, జనార్ధన్ వీరి భూములు వేరే సర్వే నంబర్ సృష్టించి అధికారులను బెదిరించి కబ్జా చేసుకుని అమ్మకోని ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ,జిపి,పర్మిషన్ లేకుండా, కోర్టు పరిధిలోఉన్న యాద్దేచ్ఛగా ఇండ్ల నిర్మాణాలు కొనసాగిన అధికారులు పట్టించుకోరు, వీరికి అసలు కోనప్ప అండ తో నే వీరి అరాచకాలు,దౌర్జన్యాలు, గుండాజం సాగుతుందని అన్నారు. నీ ఆధారాలు అన్ని చూయిస్తూ నివ్వు చేసే అవినీతి అక్రమాలు ప్రజలకు తెలుసున, ఇకనుండి నీ ఆటలుసాగవని, ఆర్ ఎస్పీ నీ విమర్శించితే రాజకీయ పరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని బాసరత్ ఖాన్ ఖాబర్దర్ అని హెచ్చరించారు. చిన్నక్క, బేడికల్ పాపయ్య, జనారదన్, బెదికలా చిన్నిడు, చూణార్ కర్ఈశ్వర్ బాయి, వీరి భూముల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, బాసరత్ ఖాన్ అనుచరులు, కొన్నప్ప అండ తోనేరెచ్చి పోయి ఒక మంచిగా విధులు నిర్వహిస్తున్న బెజ్జూర్ ఎస్సై పై దాడి చేసి,కాలర్ పట్టే స్థాయికి తెచ్చిన ఘనత కోనప్ప ది..సిర్పూర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలు, దాడులు, ప్రజా సౌమ్యం లేకుండా 10సంవత్సరాల నుండి బిక్కు బిక్కు మంటూ భయపడుతూ భూములు కబ్జా చేసిన ఏ అధికారికి చెప్పా కుండా ఉండి పోయారు. అవినీతి అక్రమాల ను వెలికి తీసి మీడియాతో సహా జనాలను చైతన్యం చేస్తున్నా రని,కసితో ప్రవీణ్ కుమార్ పై అరోపణలు చేశారు.టూ రిస్ట్ కాదని, సిర్పూర్ ప్రజల కష్టలను తీర్చుటకు వచ్చారాని ,కోనప్ప గూడెం లోని టేకు చెట్లనునరికి దొంగలించిఅమ్ముకునీ సంపాదిం చుకున్నారని,అభివృద్ధి చేయకుండా ఆంధ్ర నుండి వచ్చి జనాలన్నీ రెచ్చ గొట్టి అనుచరులను అభివృద్ధి చేసి గుండగిరి, దౌర్జన్యాలు, భూ కబ్జాలు చేయిస్తున్నారని అన్నారు. ఇంకోసారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై దురుసుగా ప్రవరిస్తే, ఆరోపణలు చేస్తే ఇక కార్యకర్తలు చూసుకుంటా ఉండరని ఊరంతా ఊరేగింపు గా తిప్పుతామనీ, హెచ్చరించారు.. ఇక నీ నాయకుని, అనుచరులకు తగిన బుద్ధిచెప్పే సమయం ఆసన్న మైందని అన్నారు.బాసరత్ ఖాన్ కు సవాల్ విసిరిన కొండా రాం ప్రసాద్ చర్చకు ఎక్కడైనా సిద్ధము,,, మీరు సిద్ధమా,?స్థలము నిర్ణంచండి...

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం

**-నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.**

**చెన్నారావుపేట: 8 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని ఆయన కొనియాడారు .పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని 5 లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు.గత పాలకులు నియోజక్ వర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మించలేక పోయా రన్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుటకు సిద్ధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.నిరుపేదల సంక్షేమ మే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు



ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వివేక్ వెంకటస్వామి ,అడ్లూరి లక్ష్మణ్ , మంత్రి పదవుల నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఓదెల: జూన్ 8** పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రి పదవులు నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేసిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పెద్దపెల్లి శాసనసభ్యులు చింత ౕకుంట విజయ రమణారావు నాయకత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకు న్నారు. ఉద్యమ నేత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకట స్వామి , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా



స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ , హరీష్ , శ్రీధర్ , సురేష్ , లక్మయ్యా , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను చేపట్టాలి..



**పార్వతిపురం మన్యం జిల్లా :జూన్ 8** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను చూపెట్టాలని, శని వారము సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో జిల్లాల్లో మలేరియా ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో సమర్థవంతంగా డ్రైవ్ ను నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పడవలసిన అవసరం ఎంతైనా ఉందని, వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో పూర్వ మహిళ కానిస్టేబుల్ కు సన్మానం



**ఓదెల: జూన్ 8 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేసి విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సూత్రపు లావణ్యను పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం లో పని చేస్తూ టీచర్ గా ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని మహిళా పోలీస్ కానిస్టేబుల్ గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకంతో పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందియమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

# చక్కెర ఎక్కువగా తింటున్నారా..? ఎన్ని చర్మ సమస్యలు వస్తాయో మీకు తెలుసా..?

ఎక్కువ గా చక్కెర తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని మనలో చాలా మందికి తెలుసు. అయితే ఇది చర్మాన్ని దెబ్బతీసి, వయసు పెరిగినట్లుగా కనిపించేలా చేస్తుందని చాలా మందికి తెలియదు. ఈ విషయం గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.చక్కెర ఎక్కువగా తినడం వల్ల సాధారణంగా బరువు పెరగడం, మధుమేహం, దంత సమస్యలు వంటివి వస్తాయి.కానీ దీని వల్ల మన చర్మం ఎలా ప్రభావితం అవుతుంది, ముసలితనం త్వరగా ఎందుకు వస్తుందో చాలా మందికి అవగాహన ఉండకపోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ సమస్య చాలా ముఖ్యమైనది. ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.అధిక చక్కెర తినడం వల్ల శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రక్రియలో చక్కెర అణువులు చర్మాన్ని బలంగా సాగే గుణంతో ఉంచే కొలాజెన్, ఎలాస్టిన్ అనే ముఖ్యమైన ప్రోటీన్లను దెబ్బతీస్తాయి. దీని వల్ల చర్మం తన మృదుత్వాన్ని, బిగుతును కోల్పోయి వదులైపోతుంది. ఫలితంగా ముడతలు ఏర్పడతాయి.కొలాజెన్, ఎలాస్టిన్ వంటి ప్రోటీన్లు ఈ ప్రక్రియ వల్ల పాడైపోయి చర్మంలోని సహజమైన సాగే గుణం తగ్గిపోతుంది. ఈ కారణంగా ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల చర్మం త్వరగా ముడతలు, సాగిపోవడం వంటి వృద్ధాప్య లక్షణాలను చూపుతుంది.అధిక చక్కెర తినడం అనేది ఇష్టమైన అలవాటు అయినప్పటికీ.. ఎక్కువ కాలం దీన్ని కొనసాగిస్తే అనేక సమస్యలకు దారితీస్తుంది. అధిక చక్కెర వల్ల శరీరంలో వాపు వస్తుంది. ఇది చర్మం ఎర్రబడటం, రంగు తేడా రావడం, మచ్చలు, కొన్నిసార్లు మొటిమలు, ఇతర చర్మ సమస్యల కు కారణం అవుతుంది. దీని వల్ల చర్మం తన సహజమైన నిగారింపును కోల్పోవడం మొదలు పెడుతుంది.అలాగే ఎక్కువ చక్కెర తీసుకోవడంతో UV కిరణాల వల్ల చర్మానికి జరిగే నష్టం మరింత పెరుగుతుంది. దీని ఫలితంగా చర్మంపై నల్ల మచ్చలు ఏర్పడతాయి.. సహజ ప్రకాశం తగ్గిపోతుంది.చక్కెరను తగ్గించి చర్మ సంరక్షణ కోసం నిపుణులు కొన్ని ముఖ్యమైన మార్గాలను సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు, నట్స్, ఆకుపచ్చ కూరగాయల ను ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. వీటితో పాటు రోజంతా తగినంత నీళ్లు తాగడం ముఖ్యం, ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. అలాగే సూర్యరశ్మి నుండి చర్మాన్ని కాపాడుకోవడానికి సన్ స్క్రీన్ ను తప్పకుండా ఉపయోగించాలి. చక్కెర ఎక్కువగా తీసుకోవడం కేవలం ఆరోగ్యానికి హానికరం కాదు.. చర్మం మీద కూడా దీర్ఘకాలికంగా చెడు ప్రభావాలను చూపుతుంది. అందువల్ల చక్కెర బదులు పూర్తి ధాన్యాలు, పండ్లు, పప్పులు వంటి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ అలవాట్లు ఆరోగ్యకరమైన, కాంతివంతమైన చర్మానికి దోహదపడతాయి.

## కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు హాజరైన 226 మంది విద్యార్థులు...

**అర్హత సాధించిన విద్యార్థులకు తగిన చేయూతనిస్తాం.. సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ...**



పదవ తరగతి లో 470 సాధించిన విద్యార్థులు , నిరు పేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల నిమిత్తం సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్, కపిల్ విద్య వారధి ద్వారా ఆర్థిక చేయూత నివ్వాలనే సంకల్పంతో అర్హత కలిగిన విద్యార్థుల కోసం ఆదివారం రోజున కరీంనగర్లో నిర్వహించిన అర్హత పరీక్ష కు 226 మంది విద్యార్థిని , విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యంగా అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుం దని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి



**దేవరగట్టు:** ఆదివారం కావడంతో దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## అనంతపురంలో అరెస్టులకు దారి తీసిన తెలుగు మహిళల ఆందోళనలు






**అనంతపురం : 08:**అమరావతి మహిళల గురించి నీచంగా మాట్లాడటంపై సాక్షి ఆఫీస్ వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో సాక్షి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన తెలుగు మహిళలు సాక్షి ఆఫీస్ ఎదుట పేపర్లు దహనం చేసిన తెలుగు మహిళ లుకార్యాలయానికి ఉన్న సాక్షి అక్షరాలను తొలగించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకు న్నారు తెలుగు మహిళా నేతల్ని అరెస్టు చేసి 4వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు సాక్షి యాజమాన్యం నీచంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతిపై కక్షతో భూములు ఇచ్చిన తల్లుల గురించి ఇంత నీచంగా మాట్లాడుతారా భారతీ రెడ్డి కూడా ఒక మహిళే కదా! దీనిపై ఎందుకు స్పందించడం లేదని జగన్ రెడ్డి నీకు ఇద్దరు ఆడ బిడ్డలు ఉన్నారు ఇలా మాట్లాడే వారిని మీరు ప్రోత్సహిస్తారా మహిళలపై ఉచిత వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని కృష్ణం రాజులు క్షమాపణలు చెప్పాలని వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే పరిమాణాలలో తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు

## యోగంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని :** యోగాంధ్ర మాసోత్స వాల్లో భాగంగా సీనియర్ సిటిజనులతో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం యోగాసనాలు వేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దారు శివ రాముడు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఉప తహశీల్దారు వలి భాష, యోగాభ్యాసకులు

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలినిజ నిర్ధారణ కమిటీ డిమాండ్




**అనంతపురం 08:**దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినం గా శిక్షించాలని నిజ నిర్ధారణ కమిటీ నాయకులు సాకే హరి,కుల్లాయప్ప, సురేష్, పసులూరి ఓబులేసు,బికేఎస్ ఆనంద్,కదిరిప్ప,సుగామంచి శ్రీనివాసులు, నరేష్,హరినాథ్ రెడ్డిలు డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మైనర్ బాలికపై జరిగిన దారుణ దుశ్చర్య ఖండిస్తూ మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ.. రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనుల మహిళలు బాలికలపై జరుగుతున్న అత్యాచార సంఘట నలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.అలాగే రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించా లన్నారు.తండ్రి చనిపోయి తల్లికి మతిస్థిమితం లేక అనాధగా బతుకుతున్న బాలికపై కామందు లు కర్కశంగా ప్రవర్తించారని మండిపడ్డారు.దళిత మహిళ హెూం శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఎస్సీ,ఎస్టీల మహిళలకు బాలికలకు భద్రత కరువైందన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగ మంటే దళితు లపై గ్యాంగ్ రేప్‌లు హత్యలు దాడులు,దౌర్జన్యాలు చేయడమేనా అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అత్యాచారానికి గురైన కుటుంబానికి అన్ని రకాల న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటూ పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ వన్నూరు స్వామి దావీదు ఎర్రి స్వామి రాకెట్ల సూర్య నారాయణ రామ్మోహన్ తదితరలు పాల్గొన్నారు.

# ఒంటరితనాన్ని ఓడించలేమా !

**(09 - 15 జూన్ "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు" సందర్భంగా)**

ఒంటరితనం ఓ మానసిక భావోద్వేగ ప్రక్రియ. కొందరికి ఒంటరితనం లేదా ఏకాంతం ఓ అద్భుత అవకాశంగా నిలిస్తే మరి కొందరిలో ఒంటరితనం ఓ అవాంఛనీయ అనారోగ్యకర సమస్యగా నిలుస్తున్నది.దాదాపు 50 శాతం జనాభా అంతర్ము ఖులుగా ఒంటరితనాన్ని కోరుకుంటారు, అనారోగ్యాల బారిన పడతారు. కొందరికి ఒంటరితనం వరమయితే మరి కొందరికి అది శాపంగా మారుతోంది. పరిమిత ఒంటరితనం శారీరక, మానసిక వికాసానికి, సానుకూల భావనలు జనించడానికి దోహదపడుతుంది. మితి మీరిన ఒంటరితనం ప్రమాదకరంగా మారి చివరికి ప్రాణాంతకం కూడా అవుతుంది. ఒంటరితనాన్ని మనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే అది వ్యక్తి సంపూర్ణ శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. ఒంటరితనానికి, ఏకాంతవాసానికి తేడా ఉన్నది. ఒంటరితనం అనేది ఒక భావోద్వేగ ప్రతికూల స్థితి. తాను ఇతరులతో కనెక్ట్ కావాలని కోరుకున్నప్పటికీ, వారి చుట్టు ఎవరూ లేరని భావించడాన్ని ఒంటరితనం అనవచ్చు. ఏకాంతం అనేది ఒక వ్యక్తి కావాలని ఒంటరిగా ఉండడం, తమ చుట్టు పక్కలకు దూరంగా ఉంటూ ఆలోచనలు చేయడం అని అర్థం చేసుకోవాలి. ఏకాంతం అనేది ఒక ఆశావహ ప్రయోజనకర మానసిక స్థితి.

**ఒంటరితనం అవగాహన వారోత్సవాలు :**

ఒంటరితనం అనేది రుగ్మతగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని,దాని పట్ల ప్రజలకు కనీస పరిజ్ఞానం అందించడానికి ప్రతి ఏట 09 నుంచి 15 జూన్ వరకు "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు లేదా లోన్లీనెస్ అవేర్‌నెస్ వీక్" పాటించడం జరుగుతోంది. 2025 ఒంటరితనం అవగాహన వారం ఇతివృత్తంగా "ఒంటరితనాన్ని ఐక్యతతో ఎదుర్కొందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తారు. సహజమైన మానవ భావోద్వేగ ఒంటరితనం పట్ల ప్రజల్లో కళంకంగా భావించబడుతున్న వేళ దానిని అధిగమించడానికి పౌర సమాజం కూడా కృషి చేయాలి. ఒంటరితనం పట్ల నిర్భయంగా, బహిరంగంగా చర్చలు చేయాలి. ఒంటరితనం వలయంలో చిక్కిన అభాగ్యులతో మాట్లాడుతూ వారితో మానవ సంబంధాలు, సంభాషణలు పెరిగే విధంగా చూద్దాం.

**ఒంటరితనం దుష్ప్రభావాలు:**

నిశ్శబ్ద రుగ్మతగా సమాజంలో వ్యాపిస్తున్న ఒంటరితనాన్ని ఒక దురాచారంగా లేదా ప్రతిష్ఠకు మచ్చగా నిలుస్తున్న వేళ దాని పట్ల అవగాహన కల్పించడం జరగాలి. దీర్ఘకాలం పాటు ఒంటరి తనాన్ని అనుభవించిన వారిలో తీవ్రమైన అనారోగ్యాలు కలుగు తాయి. ఒంటరితనం హద్దులు మీరితే మతిమరుపు, హృదయ నాళ అనారోగ్య సమస్యలు, స్ట్రోక్, నిరాశ, ఆందోళన, అకాల మరణాలు,అలసట,ఆత్మన్యూనత భావం, మానసిక ఒత్తిడి లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం ఫలితంగా శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ప్రతికూలతలతో పాటు మానవ సంబంధాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

**ఏకాంతవాసం వల్ల ప్రయోజనాలు:**

కొందరు వ్యక్తుల్లో ఒంటరితనం లేదా ఏకాంతవాసం పలు ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వ్యక్తిగత ఎదుగుదల, ఆత్మ విమర్శ చేసుకునే అవకాశం,గత లోపాలను సరిదిద్దుకునే ఆలో చనలు,రేపటి ప్రణాళికల రచనలు,తనలోని బలాలు/ బలహీన తలను విశ్లేషించుకునే సదవకాశం, లక్ష్యాసాధన మార్గాల అన్వేషణలు, తన గూర్చి తాను ఆలోచించుకోవడం, సృజనశీల ఆలోచనలు, ఉత్పత్తికి ఊతం, ఏకాగ్రత పెరుగుదల, ఇతరుల ప్రభావాలకు దూరంగా స్వతంత్ర భావాలకు పట్టం కట్టడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం,సమతుల సామాజిక సంబంధా ల్లో ప్రగతి, ఆత్మ విమర్శకు అవకాశం, విశ్రాంతి దొరకడంతో రేపటికి శక్తిని కూడగట్టుకోవడం లాంటి అనేక ప్రయోజనాలు ఒంటరితనానికి లేదా ఏతడకాంతవాసానికి ఉంటాయి.

**ఒంటరితనాన్ని ఓడించడం ఎలా ?**

ఒంటరితనాన్ని ఓడించి చురుకుగా, సరదాగా సమాజంతో మమేకం అవుతూ జీవితాన్ని ఆస్వాదించడానికి కొని చిట్కాలను తెలుసుకుందాం. మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండడం, చొరవ తీసుకొని ఇతరులతో మాట్లాడడం, మన అభిరుచులకు తగిన బంధువులు/మిత్రులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేదికల్లో గడపడం, మనకు ఇష్టమైన పనులను చేసి ఆలడనందాన్ని పొందడం, మన భావాలను దగ్గరి వారితో పంచుకోవడం/పరిష్కార మార్గాలను తెలుసుకోవడం, ఒంటరిగా, ముభావంగా ఉండే వారికి దగ్గర కావడం లాంటి చర్యలు ఒంటరితనమనే రుగ్మతను దూరం చేస్తాయి. ఒంటరితనాన్ని పరిమితం చేస్తూ, పౌర సమాజంతో దగ్గరవుతూ, సంతోష సాగరంలో మునుగుతూ, జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటూ, ఎంపిక చేసుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, చలాకీగా ప్రవర్తిస్తూ ఆయుకారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉందాం, ఆనందాన్ని పంచుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# రాబోయే రోజుల్లో సర్కారీ స్కూళ్లలో....

**మౌలిక సదుపాయాలు కల్పనకు క్రుషి చేస్తా**
**త్వరలోనే టెన్త్ బాలికలకు 6 వేల సైకిళ్లను అందిస్తా**
**విద్యా బోధనలో 'మానేరు' విద్యా సంస్థల తీరు భేష్..**
**హగ్స్ అంగ్ హర్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలన్నింట్లోనూ మౌలిక సదుపాయా లు కల్పించేందుకు తన వంతు క్రుషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. అతి త్వరలోనే తన పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యనభ్యసిస్తున్న బాలికలందరికీ ఉచితంగా 6 వేల సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోందని, ముఖ్యంగా టెన్త్ క్లాస్ లో ప్రత్యేకంగా క్లాసులున్నందున ఎక్కువ సమయం స్కూళ్లోనే ఉండాల్సి వస్తుందని చెప్పారు. గ్రామాల్లోని బాలికలను తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో వాటిని అధిగమించేందుకే సైకిళ్లను పంపిణీ చేయాలని నిర్ణయిం చినట్లు చెప్పారు.ఈరోజు సాయంత్రం కరీంనగర్ తీగలగుట్ట పల్లిలో మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హగ్స్ అండ్ హర్ట్స్" ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించారు. సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కౌన్సిలర్ శ్రీనివాస్ తోపాటు పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ ఏమన్నారంటే... ర్యాంకుల కోసం, డబ్బు సంపాదన కోసం కాకుండా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణను అలవరుస్తూ పాఠశాలను నడిపిస్తున్న మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డికి అభినం దనలు. నన్ను మొదటి నుండి ప్రోత్సహిస్తున్న వ్యక్తి కూడా. ఏళ్ల తరబడి రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాక విద్యా సంస్థలు మూసివేస్తున్న ఈ రోజుల్లో ధైర్యం చేసి "మానేరు హగ్స్ అండ్ హార్ట్స్" పేరుతో ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం గొప్ప విషయం.మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డికి ప్రత్యేక అభినందనలు. ఎందుకంటే కరీం నగర్ లో ఎడ్యుకేషన్ కు మానేరు విద్యా సంస్థలు ఒక బ్రాండ్ గా మారింది.1986లో 80 మందితో స్కూల్ ను ప్రారంభించిన అనంతరెడ్డి ఈ 4 దశాబ్దాల కాలంలో కొన్ని వేల మంది విద్యార్థులకు విద్యను అందించారు.వీళ్లతో ఎంతో మంది ఈరోజు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి మానేరు విద్యా సంస్థలు అనే నమ్మకాన్ని కలిగించారు.




ఉన్నత విలువలు, అత్యున్నతమైన అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధిస్తున్నరు.మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థు లకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందిస్తున్నారు. అడ్డగోలు ఫీజులతో కార్పొరేట్ స్కూళ్లు ప్రజలను ఇబ్బంది పెడుతుంటే... ప్రజలకు అందుబాటులో ఉండేలా ఫీజులు తీసుకుంటూ స్కూల్ ను నడుపుతుండటం హర్షణీయం. మానేరు విద్యా సంస్థలు విద్యార్థులకు మరింత చేరువ కావాలని, కడారి అనంతరెడ్డి విద్యార్థులకు మరింత సేవ అందించాలని కోరుకుంటున్నా.

# రామోజీరావు మాకు స్పూర్తిదాయకం

**క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీకు నిలువెత్తు రూపం**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**
**రామోజీకి ఘన నివాళి అర్పించిన సంజయ్**

**సిరిసిల్ల:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావు లోని క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ ఎప్పటికీ స్పూర్తిదాయ కమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలనుఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏమన్నారంటే...ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా



ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, దూరదృష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటి కీ స్పూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూ రాలని, ఆయన ఆశయాల సాధనలో ఈనాడు గ్రూపు సంస్థల మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి.

# ఊపిరితిత్తుల ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



**లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహణ**

**యాడికి జూన్ 8:**మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో ఆదివారం ఏర్పాటుచేసిన ఊపిరితిత్తుల ఉచిత వైద్య శిబిరం కి భారీ స్పందన లభించిందని లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న 82 మంది శిబిరంలో పాల్గొని డాక్టర్ తో పరీక్షలు నిర్వహించుకుని ఉచిత మందులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముందుగా ఏర్పాటుచేసిన సభలో శాన్విక చెస్ట్ అండ్ అలర్జీ కేర్ హాస్పిటల్ డాక్టర్ కోన మురళీధర రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల సమస్య లు ఎందుకు వస్తాయి వాటిని నివారించుకోవడానికి ఏం చేయాలి అని తెలియజేయడం జరిగింది. రిటైర్డ్ హెడ్మాస్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం దీనికి అనం తపురం నుంచి డాక్టర్లు సహ కరించి ఇక్కడికి వచ్చి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం ఎంతో సేవా భావం కలిగిన వారు మాత్రమే ఇలా చేయగలరని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ అవకాశాన్ని యాడికి మండల ప్రజలు వినియోగిం చుకోవాలని కోరారు. గాంధీజీ స్కూల్ రామ మోహన్ మాట్లాడు తూ లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుండాలని ప్రతి ఒక్కరు ఎంతో కొంత సేవాభావం అలవాటు చేసుకుని ఇలా పరులకు సహాయపడుతూ ఉండాలని తెలిపారు. అలాగే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవల గురించి విచ్చేసిన వారికి తెలియజేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్ కోన మురళీధర రెడ్డి ని లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం విచ్చేసిన ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు విలువగల ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షని ( పి ఎఫ్ టి) ఉచితం గా పరీక్షించిన తరువాత డాక్టర్



చెక్ చేసి తగిన మందులను రాసి ఇవ్వడం జరిగింది. మందులు రాసిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ డాక్టర్ కి మరియు లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులం దరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాన్విక చెస్ట్ అండ్ అలర్జీ కేర్ డాక్టర్ కోన మురళీధర రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది , రిటైర్డ్ స్కూల్ హెడ్ మాస్టర్ విజయభాస్కర్ రెడ్డి, ప్యారడైజ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర, రంగస్వామి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చందగాని ధ్రువ నారాయణ, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షుడు బండారు బాలకృష్ణ, సభ్యులు పర్లపాటి మహేంద్ర,చింతా నరసింహ,సాకరే శంకరప్ప,టీ లక్ష్మీకాంతమ్మ, పల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది...

## షైనింగ్ స్టార్ కు ఎంపికైన స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థి



**యాడికి జూన్ 8:**యాడికి:ఎస్. ఎస్. సి ఫలితాల లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వం అంద జేయనున్న షైనింగ్ స్టార్ పురస్కారానికి యాడికిలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థి ఈ. తేజ ఎంపిక య్యారు.సోమవారం అనంతపురంలో నిర్వహించను న్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ చేతుల మీదుగా తేజ షైనింగ్ స్టార్ పురస్కారం అందు కోనున్నారు.షైనింగ్ స్టార్ పురస్కారానికి ఎంపికైన ఈ. తేజ ను స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ, ఇలాహి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.షైనింగ్ స్టార్ పురస్కారానికి ఎంపికై న తేజ మాట్లాడుతూ స్టార్ ప్యారడైజ్ పాఠశాల ఉపాధ్యాయుల ఉత్తమ భోధన, పాఠశాలలో క్రమశిక్షణ, ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహణ నాకు పురస్కారం వచ్చేలా చేశాయని తెలిపారు.

## ముస్తఫా ఖాదర్ వలీ దర్గాలో అన్నదానం



**యాడికి జూన్ 8:** శనివారం రాత్రి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో గంధం మహోత్సవాలు నిర్వహించారు అనంతరం హిందూ ముస్లిం సోదరులకు ఆదివారం ఉదయం 12 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్నదానం చేశారు దర్గా నిర్వాహకులు నబి రసూల్. మహమ్మద్ అనంతరం హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## పలకరింపులు.. పరామర్శలు..!

**-కర్మ క్రియలకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో పర్యటన**



**పాకాల:**చంద్రగిరి నియో జక వర్గం పరిధిలోని తిరుపతి రూరల్, పాకాల మండలాల్లో నియోజకవర్గం పార్టీ సమన్వ యకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదివారం పర్యటించారు. కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ విషాదం జరిగిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ విప్పర్ల రెడ్డెప్ప నాయుడు దశ దిన కర్మ క్రియలకు హాజరై ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాకాల మండలం కొత్త వడ్డిపల్లి పంచాయతీ గుడార్ల బండ గ్రామంలోని వైసీపీ నేత లింగయ్య సోదరుడు దాము ఇంట జరిగిన కర్మ క్రియలకు హాజరై ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకు ముందు దాము కుమార్తె జాహ్నవి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ పర్యటనలో మోహిత్ రెడ్డి వెంట ఆయా మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిత గ్రామం లక్ష్యం గా మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు



**రాజంపేట -** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందలూరు కన్యకా చెరువు మరియు చెరువు అలుగు వద్ద ఉన్నటువంటి గంగమ్మ దేవాలయం ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ పరంపరలో భాగంగా హరిత గ్రామమే లక్ష్యంగా లయన్స్ మరియు వాకర్స్ క్లబ్ సభ్యులు సమిష్టిగా శ్రమదానంతో మరిన్ని మొక్కలను నిన్న మరియు ఇవాళ అరవపల్లి జిల్లా పరిషత్ మైదానం చుట్టూ నాటడం జరిగింది, అలాగే మొక్కలు నాటడం కొరకు గుంతలు తీయుటకు ఎర్త్ అగర్ మిషన్ ను డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు గారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు, ఎస్ ఐ మన్నెం రామమోహన్. లయన్ కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోదపోతుల రాము, శ్యామన బోయిన గురు ప్రసాద్,కొత్తపల్లి రాజాచారి, జంగం శెట్టి హరి, గంధం గంగాధర్, గండికోట కృష్ణ కుమార్,యంబులూరు ప్రదీప్ మన్నెం చరణ్, సాయి చరణ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## తులసి ఆకులు నములుతున్నారా..? అయితే ఇది మీకోసమే..!



తులసి మన సంస్కృతిలో ఎంతో పవిత్రమైన మొక్క. ఈ మొక్కను పూజిస్తారు. ఆయుర్వేద వైద్యం ప్రకారం కూడా తులసి చాలా ఔషధ గుణాలు కలిగిన మొక్కగా గుర్తింపు పొందింది. తులసి ఆకుల్ని టీగా, కషాయం రూపంలో తీసుకుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో కొందరు నేరుగా తులసి ఆకులు నమలడం గురించి చర్చిస్తారు. ఇది మన ఆరోగ్యానికి మంచిదా..? లేదా హానికరమా..? దీనికి సంబంధించిన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాంతులసి ఆకుల్లో ఉండే రసాయనాలు పళ్ల మీద చెడు ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా తులసి ఆకులలో ఉండే ఆర్సెనిక్ లాంటి పదార్థాలు పళ్ల మెత్తని పొర ఎనామెల్ ని నెమ్మదిగా దెబ్బతీస్తాయి. అందువల్ల తులసి ఆకులను మెల్లగా నమలడం వల్ల పళ్లకు నష్టం కలుగుతుంది. చాలా కాలం ఇలా చేస్తే.. పళ్లలో నొప్పి, పాడవడం లేదా సున్నితత్వం లాంటి సమస్యలు రావచ్చు. అలాగే తులసి ఆకులపై ఉండే తక్కువ ఆమ్ల గుణం వల్ల నోటిలో అలసట, ఎర్రటి మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇవి చర్మ సున్నితత్వం ఎక్కువ ఉన్న వారికి మరింత ఇబ్బంది కలిగిస్తాయి. అందుకే వైద్యులు తులసి ఆకులను నేరుగా నమలకూడదని..వాటి రసాన్ని నీటిలో ఉడకబెట్టి తీసుకోవాలని సూచిస్తారు.హిందూ సంప్రదాయంలో తులసి మొక్క దేవతల ప్రత్యక్ష రూపంగా భావిస్తారు. అందుకే ఈ మొక్కను ఎంతో గౌరవంగా పవిత్రంగా చూసుకుంటారు. ఈ నమ్మకం ప్రకారం తులసి ఆకులను చేతులతో జాగ్రత్తగా తీసుకోవాలి.. పళ్లతో కట్ చేయడం అనారోగ్యకరంగా, పవిత్రతకు విరుద్ధంగా భావిస్తారు. కొన్ని వేద గ్రంథాలలో ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ తులసి ఆకులను పళ్లతో నమలడం ఆపేయాలని చెబుతారు. ఈ పద్ధతి పాటించకపోతే చెడు శక్తులు కలిగే అవకాశం ఉంది అని నమ్మకం ఉంది. అందుకే తులసి ఆకులను ముందుగా నీటిలో మరిగించి.. కషాయం లేదా టీ తయారు చేసి తీసుకోవడం ఎక్కువ మంది ఇష్టపడతారు.మీరు తులసి ఆకులను ఆరోగ్యకరంగా ఉపయోగించాలనుకుంటే.. ఉదయం ఖాళీ కడుపుతో నీటిలో తులసి ఆకులను కొద్దిగా ఉడకబెట్టి ఆ నీటిని తాగడం మంచిది. దీనికి కొద్దిగా తేనె లేదా అల్లం చేర్చి తీసుకుంటే మరింత రుచికరంగా ఆరోగ్యకరంగా ఉంటుంది. ఈ విధంగా తీసుకుంటే.. తులసిలోని వైద్య ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు. అలాగే పళ్లకు హానికరం కాకుండా ఉంటుంది.తులసి ఆకులను నేరుగా ఎక్కువగా నమలడం నుండి దూరంగా ఉండండి. తులసి టీ, కషాయం రూపంలో తీసుకోవడం ఉత్తమం. మీరు తీసుకునే తులసి ఉత్పత్తులు ఆరోగ్య ప్రమాణాలతో తయారైనవిగా ఉండాలి. దీనికి తగిన జాగ్రత్తలు తీసుకోండి.తులసిని రోజూ తీసు కోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కిడ్నీలు, జీర్ణశక్తి మెరుగుపడతాయి.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన టిడిపి నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి

**ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**ఇకనుంచి ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమం**
**టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 8:-**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి లక్కిరెడ్డిపల్లె మండలంలోని టిడిపి కార్యాలయంలో ప్రజలు సమర్పించిన పలు అర్జీలను స్వీకరించి సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని అక్కడికక్కడే పరిష్క



రించడం జరిగింది. దీంతో లక్కిరెడ్డిపల్లె మండల ప్రజలు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించడం జరిగింది. దీంతో మంత్రివర్యుల తనయుడు టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి నియోజకవర్గంలోని రాయ చోటి,సంబేపల్లి,గాలివీడు,లక్కిరెడ్డిపల్లె,రామాపురం, చిన్నమండెం ఈ 6, మండలాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుంది. రాబోయే రోజులలో ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగు తుందని టిడిపి యువ నాయకులు నిత్యాల్ నాగిరెడ్డి తెలిపారు.

## వచ్చే నెల ఆఖరికి బయో మైనింగ్ పూర్తి చేయాలి

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**కర్నూలు జిల్లా :** గార్గేయపురం డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ వచ్చే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదేశించారు. ఆదివారం ఆయన డంప్ యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ గార్గేయపురం డంప్ యార్డులో కొన్నేళ్ళ క్రితం బయో మైనింగ్ ప్రక్రియను చేపట్టిందని, డంప్ యార్డులో 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు చెత్తా శుద్దీకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికి 43 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మిగిలిన 22 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను వచ్చే నెల ఆఖరికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రామెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేస్తారని, ప్లాస్టిక్, ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. కాగా అంతకుముందు కమిషనర్.. ఏ.క్యాంపు, బళ్ళారి చౌరస్తా, యస్.ఏ.పి. క్యాంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏ.క్యాంపులో పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యలను గమనించిన కమిషనర్, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ టీ హోటల్ వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో సంబంధిత హోటల్ నిర్వాహకుడిపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే యస్ఏపి క్యాంపు, బళ్ళారి చౌరస్తా వద్ద నూతన బైపాస్ రహదారిని కమిషనర్ పరిశీలించారు.కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**పూర్ణకుంభంతో స్వాగతం**
**భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం**
**స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా**
**ఆలయ మర్యాదలతో ఘన సత్కారం**

**రాజంపేట - :** నందలూరు నండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని ఆరవపల్లిలో కొలువైన శ్రీ సీతారాముల ఆలయ పునర్నిర్మాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ లు ఆలయానికి చేరుకుని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంపా సుధాకర్, ప్రసాద్, చలపతి మల్లికార్జున, శివయ్యల ఆధ్వర్యంలో



పూర్ణకుంభంతో మేళతాళాల మధ్య మేడ విజయ శేఖర్ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గజమాలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ



కార్యదర్శి కానకూర్తి వెంకటయ్య, బెస్త సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య, సుదర్శన్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ జంబు సూర్యనారాయణ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గైడ్స్ శిక్షణలో ఉన్న బాలికలను అభినంచిన యల్లటూరు

**రాజంపేట -** రాజంపేట పట్టణం నందు జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో అన్నమయ్య జిల్లా ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ వారు గైడ్స్ త్రితీయ సోపాన్ మరియు టెస్టింగ్ క్యాంప్ వారు ఐదు రోజుల శిక్షణలో బాగంగా నేడు మూడవ రోజు ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు విచ్చేయడం జరిగింది. శిక్షణ పొందుతున్న107 మంది బాలికలు కల్పంచే వసుతుల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరందరూ ఈ గైడ్ వింగ్ లో శిక్షణ పొందుతు న్నందుకు మిమ్మల్ని అందరిని నేను అభినందిస్తున్నానని, ఈ ఐదు రోజుల శిక్షణలో మనం ఏం నేర్చుకున్నాము, మనకు ఏమి ఉపయోగపడుతుంది, మనం ఎలా ముందుకు వెళ్లాలి, వీటి మీద దృష్టి సాధించి మీరు బలమైన మహిళలుగా ముందు ముందు దేశం గర్వపడేలా ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ గైడ్ విభాగానికి మన రాష్ట్ర ప్రభుత్వం 0.5 రిజర్వేషన్ కల్పించి ఉందని మీరు పై చదువుల చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగ



డానికి ఈ రిజర్వేషన్ మీకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, విశ్రాంత పోలీస్ అధికారి కడిమెళ్ళ శ్రీనివాసరాజు, లక్ష్మీ నరసయ్య ,పివిఆర్ కుమార్, బుజ్జి బాబు ,శివ శంకర్ రాజు ,ఉపాధ్యాయులు శేషారెడ్డి ,లక్ష్మీకర్,వీరయ్య ,సారా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపింగళ సంకష్టి చతుర్థి రోజున ఏర్పడనున్న 3 శుభ యోగాలు.. గ్రహ దోషాలు తొలగేందుకు గణపతిని ఎలా పుజించాలంటే..

హిందువులకు ప్రతి తిథి ముఖ్యమైనదే. ప్రతి నెల పౌర్ణమి తర్వాత వచ్చే చతుర్థి తిథిని సంకటహర చతుర్థి అని.. లేదా సంకష్టి చతుర్థి అని అంటారు. ఈ రోజున గణపతిని పుజిస్తారు. భక్తులు సంకటహర చతుర్థి రోజున సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఉపవాసం ఉండి, చంద్రుడిని పూజించిన తర్వాత మాత్రమే ఉపవాసం ముగించాలి. ఈ రోజున పూజలో గణేశు డికి దర్భ గడ్డి, మోదకం, పండ్లు మొదలైనవి సమర్పించాలి. ఈ చంద్రుడిని పూజించడం ద్వారా చంద్ర గ్రహాన్ని బలోపేతం చేసుకోవచ్చు. ఇలా పూజిస్తే గణేశుడి ఆశీస్సులతో పనిలో అడ్డంకులు తొలగిపోతాయి.ఒక సంవత్సరంలో చంద్రునికి పన్నెండు దశలు ఉంటాయి. కనుక హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెలా సంకష్టి చతుర్థి జరుపుకుంటారు. ప్రతి సంకటహర చతుర్థి తిథికి ఒక నిర్దిష్టమైన పేరు, ప్రాముఖ్యత ఉంది. సంకష్టి అంటే విముక్తి .. గణేషుడిని విఘ్నాలకధిపతి, దుఃఖార్థ (దుఃఖా లను తొలగించేవాడు) అని పూజిస్తారు కనుక.. ఈ రోజున భక్తులు అడ్డంకులు, దుఃఖాలను తొలగించడానికి ఉపవాసం ఉంటారు. ఈ రోజున చేసే పూజని సంకటహర చతుర్థి అని కూడా పిలుస్తారు. ఎందుకంటే గణేషుడిని అడ్డంకులు లేదా సమస్యలను తొలగించే దేవుడిగా పూజిస్తారు. సంకష్టి ఉపవాసం పాటించే ఆచారం 700 లో ప్రారంభమైందని నమ్ముతారు. సంకటహర చతుర్థి ప్రాముఖ్యత సంకటహర చతుర్థి రోజున భక్తులు గణేశుడి కృష్ణ పింగళ మహా గణపతి అవతారాన్ని, శ్రీ శక్తి గణపతి పీఠాన్ని పూజిస్తారు. సంకటహర చతుర్థి రోజున ఉపవాసం ఉండి గణేశుడిని పూజించడం వల్ల ఇబ్బందులు తొలగిపోతాయి. పురాణాల ప్రకారం ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు పాండవ రాజు యుధిష్ఠిరుడికి ఈ ఉపవాసం





ప్రాముఖ్యతను వివరించాడు. అందువల్ల భక్తుడు గణేశుడి ఆశీర్వాదం పొందడానికి సహాయపడే పురాతన సంప్రదాయంగా ఇది పరిగణించబడుతుంది. భక్తులు రోజంతా ఉపవాసం ఉంటారు. వ్రత కథను చదువుతారు. చంద్రుడిని చూసిన తర్వాత గణేశుడిని పూజిస్తారు. కనుక ఈ పూజ సమయం చంద్రోదయ సమయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సంకష్టి రోజున భక్తులు సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఉపవాసం ఉంటారు. చంద్రుడిని దేవుడిని పూజించిన తర్వాత మాత్రమే ఈ రోజు ఉపవాసాన్ని విరమిస్తారు. సంకటహర చతుర్థి రోజున ఏర్పడే మూడు శుభ యోగాలు జేష్ఠ మాసం కృష్ణ పక్ష చతుర్థి తిథిని కృష్ణపింగళ సంకటహర చతుర్థి అని అంటారు. ఈసారి జూన్ 14న సంకష్టి చతుర్థి రోజున 3 శుభ యోగాలు ఏర్పడనున్నాయి. ఈ రోజున పాతాళ భద్ర ఉంటుంది. ఈ తిథి రోజున పగలు గణేష్ పూజ , రాత్రి చంద్ర పూజ నిర్వహిస్తారు. కనుక ఈ రోజు పూజా శుభ సమయం, ప్రాముఖ్యతను గురించి తెలుసుకుందాం.ఈసారి కృష్ణపింగళ సంకష్టి చతుర్థి రోజున 3 శుభ యోగాలు ఏర్పడుతున్నాయి. దీనితో పాటు భద్రు నీడ కూడా ఈ రోజున ఉంటుంది. కనుక సంకష్టి చతుర్థి రోజున గణపతిని, చంద్రుడిని పూజిస్తారు. ఈ సంకష్టి చతుర్థి రోజున 3 శుభ యోగాలు ఏర్పడుతున్నాయి. ఉపవాసం ఉన్న రోజున మధ్యాహ్నం 01:13 వరకు బ్రహ్మ యోగం ఉంటుంది. ఇంద్ర యోగం మధ్యాహ్నం 01:13 నుంచి రాత్రి వరకు ఉంటుంది. చతుర్థి తిథి రోజున సర్వార్థ సిద్ధి యోగం జూన్ 15న అర్ధరాత్రి 12:22 నుంచి ఉదయం 05:23 వరకు ఉంటుంది. కృష్ణపింగళ సంకష్టి చతుర్థి రోజున శివవాస యోగం ఏర్పడుతుంది, ఇది మధ్యాహ్నం 03:46 నుంచి ఏర్పడుతుంది. ఈ శుభ సందర్భంగా మహాదేవ కైలాస పర్వతంపై పార్వతితో కలిసి ఆశీనుడయ్యాడని నమ్మకం.సంకటహర చతుర్థి తేదీ ప్రాముఖ్యత

వేద క్యాలెండర్ ప్రకారం సంకష్టి చతుర్థి జూన్ 14వ తేదీ, శనివారం మధ్యాహ్నం 3:46 గంటలకు ప్రారంభమై జూన్ 15, మధ్యాహ్నం 3:51 గంటలకు ముగుస్తుంది. సంకష్టి చతుర్థి జూన్ 14, శనివారం ఉదయతిథితో జరుపుకుంటారు.

చంద్రోదయ సమయం జూన్ 14 – రాత్రి 10:07గంటలకు

చంద్రుడికి సమర్పించాల్సిన నైవేద్యం కృష్ణపింగళ సంకష్టి చతుర్థి తిథి రోజున చంద్రుడిని పూజించాలి. చంద్రుడికి పచ్చి పాలు సమర్పించండి. ఈ రోజు చంద్రుడిని పూజించడం ద్వారా జాతకంలోని చంద్ర దోషాలను పోగొట్టుకోవచ్చు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

సోమవారం, జూన్ 09, 2025



## భారత్‌కు పసిడి పంట.. ఒకేరోజు ఆరు స్వర్ణాలు.. అదరగొట్టిన తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి



**ఢిల్లీ:**తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్‌లో భారత అథ్లెట్లు తొలి రోజే పసిడి పంట పండించారు. ఏకంగా ఆరు విభాగాల్లో మన అథ్లెట్లు స్వర్ణాలు గెలిచి శుభారంభం చేశారు .తెలుగమ్మాయి, జ్యోతి యర్రాజి.. మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌ను 12.99 సెకన్లలోనే పూర్తిచేసి స్వర్ణం గెలిచింది. జాతీయ స్థాయిలో ఆమె రికార్డు (12.78 సెకన్ల)ను అధిగమించే అవకాశాన్ని తృటిలో కోల్పోయినా రేసులో మాత్రం ఆమె పసిడిని ముద్దాడింది. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్‌లో తేజస్ శిర్సే.. 13. 52 సెకన్లలో గమ్యాన్ని ముద్దాడి పసిడి నెగ్గాడు.మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో పూజ (4:11.63 సెకన్లు), పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ (16.21 మీటర్లు)కూ బంగారు పతకాలు దక్కాయి. పురుషుల 4%ంం%100 మీటర్ల రిలే టీమ్ ఈవెంట్‌లో గుర్విందర్ సింగ్, మణికంఠ, అమ్లన్, అనిమేష్‌తో కూడిన బృందం 38.75 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి స్వర్ణం గెలిచింది. ఇదే విభాగం మహిళల కేటగిరీలో సుదీక్ష, అభినయ, స్నేహ, నిత్య బృం దం.. 44.07 సెకన్లతో రికార్డు స్థాయిలో రేసును పూర్తిచేసి గోల్డ్ మెడల్ కొట్టింది.

## భారత్ ఏ 348 ఆలౌట్



**నార్తాంప్టన్:** ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న అనధికారిక రెండో టెస్టులో భారత్ 'ఏ' జట్టు ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న ఈ పోరులో ఓవర్‌నైట్ స్కోరు 319–7తో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమ్‌ఇండియా 348 పరుగులకు ఆలౌటైంది.సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సెంచరీతో రాణించగా, మిగతా వాళ్ల బ్యాట్లు ఝుళిపించలేకపోయారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ ఏ.. 192/3 పరుగుల స్కోరు చేసింది. ఎమిలియో (71) రాణించాడు.

## నార్వే చెస్ చాంప్ కార్ల్‌సన్.. ఏడోసారి టైటిల్ సొంతం



**స్టావెంజర్(నార్వే):** ప్రతిష్ఠాత్మక నార్వే చెస్ చాంపియన్‌షిప్ లో స్టార్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్ మరోమారు విజేతగా నిలిచాడు. తనకు అచ్చొచ్చిన నార్వే చెస్ టోర్నీలో ఏకంగా ఏడోసారి టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు.శనివారంతో ముగిసిన టోర్నీ లో కార్ల్‌సన్ 16 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి క్లాసిక్ విభాగంలో తనకు తానే సాటి అని నిరూపించు కున్నాడు.టోర్నీలో వరుస విజయాలతో టైటిల్‌పై ఆశలు రేపిన భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ ఆఖరి రౌండ్‌లో ఘోరంగా తడబడ్డాడు. అమెరికా జీఎం ఫాబియానో కరువన(15.5)తో జరిగిన చివరి రౌండ్ గేములో ఓటమి ఎదుర్కొన్న గుకేశ్ 14.5 పాయింట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు.ఫాబియానోతో ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో కీలక సమయంలో చేసిన తప్పిదం వల్ల గుకేశ్ టైటిల్ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. మరోవైపు మహిళల విభాగంలో ఉక్రెయిన్‌కు చెందిన అన్నా ముజుచుక్(16.5) టైటిల్ విజేతగా నిలిచింది.

## 16 నుంచి ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి ?



**ఫర్టిలైజర్‌సిటీ:** పెద్దపల్లి జిల్లా రామగుండం కర్మాగారంలో యూరియా ఉత్పత్తిని ఈ నెల 16న ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి మేలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్ చేస్తారు. మళ్లీ జూన్‌లో తెరుస్తారు. అయితే ఈ నెల 8నే మరమ్మతులు పూర్తిచేయాల్సి ఉండగా, యూరియా తయారీలో కీలకమైన క్యాటలిస్ట్ కెమికల్ రాక జాప్యం జరిగింది. దీంతో 8 రోజులు ఆలస్యంగా ఉత్పత్తి ప్రారంభించనున్నారు.ఢిల్లీ నుంచి వచ్చిన నిపుణులు యుద్ధప్రాతిపదికన ఆర్ఎఫ్‌సీఎల్‌ను ఉత్పత్తి దశలోకి తేవడానికి చర్యలు ప్రారంభించారు. 11న ఆర్ఎఫ్‌సీఎల్‌ను లైటాఫ్ చేస్తే 16వ తేదీ నాటికి ఉత్పత్తి దశలోకి వచ్చే అవకాశం ఉంది.ఏటా వానకాలం సీజన్‌లో తెలంగాణకు 9.5 లక్షల టన్నుల యూరియా అవసరం ఉండగా, ఆర్ఎఫ్‌సీఎల్ 3.5 లక్షల టన్నుల యూరియా సరఫరా చేస్తున్నది.రోజుకు 2,200 మెట్రిక్ టన్నుల అమ్మోనియా, 3,850 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరుగుతుంది. ఈ ఏడాది 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు ఆర్ఎఫ్‌సీఎల్‌లో 0.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది.

## మహిళలకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధరలు..!



శుభకార్యాల్లో బంగారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి ఇక జూన్ 8వ తేదీన బంగారం ధరలు భారీగా తగ్గాయి. నిన్నటి ధరల తో పోల్చుకుంటే తులం బంగారంపై ఏకంగా..బంగారం ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటు న్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. ఇక బంగారానికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పసిడి భారత దేశ సంస్కృతిలో ఓ ప్రత్యేక స్థానముంది. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే మన భారతదేశంలోనే ఎక్కువ బంగారం కొనుగోళ్లు చేస్తుంటారు. ధరలు ఎంత పెరిగినా ఏ మాత్రం తగ్గరు. మరీ ముఖ్యంగా ఆడవాళు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. ఇక జూన్ 8వ తేదీన బంగారం ధరలు భారీగా తగ్గాయి. నిన్నటి ధరలతో పోల్చుకుంటే తులం బంగారంపై ఏకంగా రూ.1600కుపైగా తగ్గుముఖం పట్టింది. ఇటీవల లక్ష రూపాయలు దాటి బంగారం ధర.. క్రమంగా దిగి వచ్చింది. మళ్లీ లక్షకు చేరువలో ఉండగా, ఈ రోజు మాత్రం భారీగానే దిగి వచ్చింది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,970 రూపాయల వద్ద ట్రేడవుతోంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,000 రూపాయల వద్ద ఉంది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బ ంగారం ధర 98,120 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల తులం ధర 89,950 రూపాయలు ఉంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,970 రూపాయల వద్ద ట్రేడవుతోంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,000 రూపాయల వద్ద ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,970 రూపాయల వద్ద ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,800 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర లక్షా 8 వేల రూపాయల వద్ద ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో లక్షా 18 వేల వరకు ఉంది. అయితే ఈ ధరలు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటుంది.

## మట్టి కోర్టు.. మహారాణి గాఫ్.. నల్ల కలువదే ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్

**పారిస్:** ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ గెలుచుకుంది. శనివారం ఫిలిప్పీ చార్టర్ కోర్టు వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో రెండో సీడ్ గాఫ్.. 6–7 (5/7), 6–2, 6–4తో టాప్ సీడ్ అరీనా సబలెంకపై విజయం సాధించి తన కెరీర్‌లో తొలి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచ నెంబర్ 1, 2 మధ్య హోరాహోరీగా జరిగిన పోరులో తొలి సెట్ ఓడినప్పటికీ తర్వాత పుంజుకున్న ఈ అమెరికా అమ్మాయి.. 2015లో సెరెనా విలియమ్స్ తర్వాత యూఎస్ నుంచి ఈ టోర్నీలో విజేతగా గెలిచిన క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. రెండున్నర గంటల పాటు సాగిన పోరులో గాఫ్.. మొదటి సెట్ ఆరంభంలో కాస్త వెనుకబడ్డా తర్వాత అనూహ్యంగా పుంజుకుంది. సబలెంక జోరుతో 4–1తో వెనుకబడ్డ ఆమె.. ఆ సెట్‌ను 6–7తో ముగించడంతో టైబ్రేక్‌కు దారితీసింది.టైబ్రేక్ మొదట్లో 4 పాయింట్లు గెలిచినా.. సబలెంక తర్వాత పుంజుకోవడంతో గాఫ్‌కు నిరాశ తప్పలేదు. కానీ రెండో సెట్ నుంచి దూకుడు పెంచిన ఆమె.. ఆ సెట్‌ను అలవోకగా గెలుచుకుంది. 32 నిమిషాల్లోనే ముగిసిన రెండో సెట్‌లో వెనుకబడ్డ సబలెంక..



ఆ తర్వాత మ్యాచ్‌పై పూర్తిగా నియంత్రణ కోల్పోయింది. గాఫ్ జోరుతో ఆమె పదేపదే తన కోచింగ్ సిబ్బంది వైపు చూస్తూ అసహనానికి లోనైంది. మరోపక్క ప్రశాంతంగా ఉంటూ వరుసగా పాయింట్లను రాబట్టిన గాఫ్.. మూడో సెట్‌నూ తన ఖాతాలో వేసుకుని కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సాధించింది.2022లో ఇదే ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో ఓడిన గాఫ్.. మూడేండ్ల తర్వాత మళ్లీ ఇక్కడే ఎర్రమట్టి కోర్టు మహారాణిగా నిలవడం గమనార్హం. ఇక టోర్నీలో టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా నిలిచి సెమీస్‌లో పటిష్ట ప్రత్యర్థి ఇగా స్వియాటెక్‌ను ఓడించిన సబలెంక.. ఫైనల్‌లో మాత్రం గాఫ్ జోరు ముందు తలవంచక తప్పలేదు. మ్యాచ్‌లో 70 అనసవర తప్పిదాలు చేసిన ఆమె.. అందుకు భారీగా మూల్యం చెల్లించుకుంది.జొకోకు షాక్ కెరీర్ 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం నొవాక్ జొకోవిచ్ మరికొంతకాలం వేచిచూడక తప్పేలా లేదు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అయినా తన కలను నెరవేర్చుకోవాలని భావించిన ఈ సెర్బియా దిగ్గజానికి సెమీస్‌లో ఒకటో సీడ్ యానిక్ సిన్నర్ (ఇటలీ) షాకిచ్చాడు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ రెండో సెమీస్‌లో సిన్నర్.. 6–4, 7–5, 7–6 (7/3)తో జొకోను ఓడించి అతడి టైటిల్ ఆశలపై నీళు చల్లాడు. వరుస సెట్లలో జొకోవిచ్‌ను ఓడించిన సిన్నర్.. ఈ టోర్నీలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరడం విశేషం. ఈ టోర్నీలో అతడికి ఇదే తొలి ఫైనల్. సెమీస్ విజయంతో సిన్నర్.. స్పెయిన్ కుర్రాడు అల్కరాజ్‌తో ఆదివారం టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకోనున్నాడు.

## అరుదైన మైలురాయికి చేరువలో జస్సీ.. ఇంగ్లాండ్ గడ్డపై తోపు ప్లేయర్‌గా భారీ రికార్డ్..

**ఇంగ్లాండ్:**ఇంగ్లాండ్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్టు మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉంది. ఇంగ్లాండ్ గడ్డపై భారత్‌తో జరిగిన 22 టెస్ట్ మ్యాచ్‌లలో జేమ్స్ ఆండర్సన్ 105 వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు ఇంగ్లాండ్‌తో మొత్తం 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 60 వికెట్లు పడగొట్టాడు.భారత పేస్ సంచలనం జస్ప్రీత్ బుమ్రా, ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో 50 వికెట్ల మైలురాయిని చేరుకోవడానికి కేవలం కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బుమ్రా, ఇంగ్లాండ్‌లో ముఖ్యంగా వారి సొంత గడ్డపై నిలకడగా రాణిస్తున్నాడు.ఇంగ్లాండ్ పిచ్‌లలో స్వింగ్, సీమ్‌ను అద్భుతంగా ఉపయోగించుకునే సామర్థ్యం బుమ్రాకు ఉంది. అతని విభిన్న రకాల బంతులు, యార్కర్లు, స్లో బంతులు, నిప్పులు చెరిగే పేస్‌తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడుతూనే ఉన్నాడు. అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్‌లను కూడా ఇంగ్లాండ్ గడ్డపై బుమ్రా అనేకసార్లు పెవిలియన్‌కు పంపించాడు.ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్న బుమ్రా, టెస్ట్ క్రికెట్‌లో వేగంగా 150 వికెట్లు తీసిన భారత పేసర్లలో ఒకరిగా నిలిచాడు. అంతేకాకుండా, గత 110 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ సగటుతో 150 వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.ఇంగ్లాండ్ పర్యటనలు ఎప్పుడూ భారత పేసర్లకు సవాల్‌తో కూడుకున్నవే. అయితే, బుమ్రా మాత్రం ఆ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, ఇంగ్లాండ్‌లో కూడా వికెట్ల వేటలో దూసుకుపోతున్నాడు. త్వరలో జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో బుమ్రా తన 50 వికెట్ల మైలురాయిని పూర్తి చేసుకుంటాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇది అతని కెరీర్‌లో మరో ముఖ్యమైన ఘనతగా నిలుస్తుంది.ఈ మైలురాయిని సాధించడం ద్వారా, ఇంగ్లాండ్ గడ్డపై అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన భారత బౌలర్లలో ఒకరిగా బుమ్రా చరిత్ర సృష్టిం చనున్నాడు. ఇది భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది. భారత పేస్ దళంలో అతని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది.ఇంగ్లాండ్‌లో ఇంగ్లాండ్‌పై అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన భారతీయులు..

1. ఇషాంత్ శర్మ – 48 వికెట్లు
2. కపిల్ దేవ్ – 43 వికెట్లు
3. జస్ప్రీత్ బుమ్రా – 37 వికెట్లు
4. అనిల్ కుంబ్లే – 36 వికెట్లు
5. బిషన్ సింగ్ బేడి – 35 వికెట్లు

ఇంగ్లాండ్‌లో భారత్‌పై అత్యంత విజయవంతమైన జేమ్స్ ఆండర్సన్..ఇంగ్లాండ్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్టు మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉంది. ఇంగ్లాండ్ గడ్డపై భారత్‌తో జరిగిన 22 టెస్ట్ మ్యాచ్‌లలో జేమ్స్ ఆండర్సన్ 105 వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు ఇంగ్లాండ్‌తో మొత్తం 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 60 వికెట్లు పడగొట్టాడు. కపిల్ దేవ్ ఇంగ్లాండ్‌తో జరిగిన



మొత్తం 27 టెస్ట్ మ్యాచ్‌లలో 85 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో భారతదేశం తరపున అత్యంత విజయవంతమైన ఫాస్ట్ బౌలర్‌గా నిలిచేందుకు జస్ప్రీత్ బుమ్రాకు 26 వికెట్లు అవసరం.భారత్–ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్‌లలో అత్యధిక వికెట్లు (ఇంగ్లాండ్‌లో)..

1. జేమ్స్ ఆండర్సన్ (ఇంగ్లాండ్) – 105 వికెట్లు
2. స్టువర్ట్ బ్రాడ్ (ఇంగ్లాండ్) – 64 వికెట్లు
3. ఫ్రెడ్ ట్రూమాన్ (ఇంగ్లాండ్) – 53 వికెట్లు
4. ఇషాంత్ శర్మ (భారతదేశం) – 48 వికెట్లు
5. అలెక్ బెడ్సర్ (ఇంగ్లాండ్) – 44 వికెట్లు
6. కపిల్ దేవ్ (భారతదేశం) – 43 వికెట్లు
7. జస్ప్రీత్ బుమ్రా (భారతదేశం) – 37 వికెట్లు.

## వేలానికి స్వగృహ ఫ్లాట్లు.. హౌసింగ్‌బోర్డు స్థలాలు కూడా..

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు చెందిన ఫ్లాట్లు, ఖాళీ స్థలాలను బహిరంగ వేలం వేయనున్నట్టు హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నిచోట్ల పూర్తయిన అపార్ట్‌మెంట్లు, మరికొన్ని చోట్ల నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్లను ఉన్నతీరుగానే విక్రయించనున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 20న దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీస్థలాలు, ఫ్లాట్లను బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి.ఇందుకు సంబంధించి గృహ నిర్మాణశాఖ కార్యదర్శి జ్యోతిబుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు సంబంధించి వనరుల సమీకరణలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ నెల 20 నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని నిర్ణయించారు.రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయిన,పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లతోపాటు, ఓపెన్ ప్లాట్లు.. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ



స్థలాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్టు గౌతమ్ తెలిపారు.రాజీవ్ స్వగృహకు సంబంధించి గాజుల రామారం, పోచారం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో (ఒకో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్‌ను ఒకే యూనిట్‌గా) ఏక మొత్తంగా విక్రయించనున్నట్టు, బిల్డర్లు, ఒక గ్రూప్‌గా ఏర్పడి కానీ, బహుళ అంతస్థుల భవనాల అవసరం ఉన్న సంస్థలు కానీ వీటిని తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.వేలం వేయనున్న ఫ్లాట్లు, ప్లాట్ల వివరాలురాజీవ్ స్వగృహ వివరాలు: రంగారెడ్డి జిల్లా తొర్రూరులో 514, కుర్మల్‌గూడలో 20, చందానగర్‌లోని 3 ఓపెన్ ప్లాట్లు, బండ్లగూడలో 159 పూర్తయిన ఫ్లాట్లు మేడ్చల్ మలాజ్‌గిరి జిల్లాలోని గాజులరామారంలోని 5 టవర్లలోని పూర్తికాని కట్టడాలు, పోచారంలోని పూర్తయిన 601 ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న 6 టవర్లలోని వివిధరకాల ఫ్లాట్లు, బహదూర్‌పల్లిలోని 69 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి.మహబూబ్ నగర్ జిల్లాలోని పోతులమడుగులో 111 , అమిస్తపూర్ లోని 45 ఓపెన్ ప్లాట్లు ఖమ్మం జిల్లాలో పోలేపల్లిలో అసంపూర్తిగా ఉన్న 8 టవర్లతో పాటు 3.38 ఎకరాల ఖాళీ స్థలం.హౌసింగ్ బోర్డు స్థలాలు: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ(కేపీహెచ్‌బీ)4వ ఫేజ్‌లో ఖాళీగా ఉన్న 7.33 ఎకరాల భూములు, అదే కాలనీలో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్లు (4598 చదరపు గజాలు, 2420 చదరపు గజాలు) ఈ–ఆక్షన్ ద్వారా విక్రయించనున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని 1,148 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఖాళీ స్థలం, సంజీవరెడ్డినగర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్‌కు చెందిన 2,605 చదరపు గజాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సంజీవరెడ్డినగర్‌లోని కమ్యూనిటీ హాలు (సెల్లార్, స్టిల్ట్, జిం1) 22,285 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 37,070 చదరపు అడుగుల పారింగ్ స్థలంతో పూర్తయ్యే స్థితిలో ఉన్నది. దీన్ని ఫంక్షన్ హాలు కోసం ఉపయోగించుకోవచ్చు.

## భారతదేశంలో త్వరలో స్టార్ లింక్ సేవలు.. కిట్ ధర తెలిస్తే షాక్

భారతదేశంలో డేటా వినియోగం భారీగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో జియో రాకతో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. అయితే ఏళ్లుగా భారతీయులు ఎలోన్ మస్క్ తీసుకొచ్చిన స్టార్ లింక్ సేవలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్టార్ లింక్ సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఎలోన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ (సాట్కామ్) సేవలకు లైసెన్స్ పొందింది. స్టార్ లింక్‌కు 15 నుంచి 20 రోజుల్లో ట్రయల్ స్పెక్ట్రం మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే భారతీయ వినియోగదారులు స్టార్‌లింక్ సేవలను పొందేందుకు ఎంత ఖర్చు చేయాలి? అని ఆలోచిస్తున్నారు.గతంలో నెలకు రూ.3,000–రూ.7,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేయగా ప్రమోషనల్ అన్‌లిమిటెడ్ డేటా ప్లాన్‌లతో ప్రారంభమవుతుందని 10 డాలర్ల కంటే తక్కువగా స్టార్ లింక్ సేవలను పొందవచ్చని తెలుస్తుంది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.850 మాత్రమే. అయితే స్టార్‌లింక్ సేవలను భారతదేశంలో నిర్ణీత మొత్తంలో అందుబాటులోకి తీసుకొస్తారని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోటీ పడేలా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. వినియోగదారులు ప్లాన్ ధరతో సంబంధం లేకుండా స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర రూ.20,000 నుంచి రూ.35,000 వరకు ఉంటుందని అంచనా. స్టార్ లింక్ సేవలను యాక్సెస్ చేయడానికి ఒకేసారి పెట్టుబడి అవసరం అవుతుంది. అయితే ఈ గణాంకాలు ఊహాజనితమైనవి ఎందుకంటే కంపెనీ ఇంకా అధికారికంగా భారతదేశం కోసం దాని తుది ధరల నిర్మాణాన్ని ప్రకటించలేదు. స్టార్‌లింక్ భూమికి కేవలం 550 కి.మీ ఎత్తులో ఉన్న తక్కువ భూమి కక్ష్యలో ఉపగ్రహాల సమూహాన్ని నిర్వహిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ ఉపగ్రహాల కంటే చాలా దగ్గరగా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తుంది.స్టార్ లింక్ సేవలు ఇప్పటికే 70 కి పైగా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత మారుమూల, విపత్తు–ప్రభావిత ప్రాంతాలకు విస్తరించాలని లక్ష్యంగా భారత్‌లో స్టార్ లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.




స్పేస్‌ఎక్స్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,000 ఎల్‌ఈఓ ఉపగ్రహాలను మోహరించింది. వీటి సంఖ్యను 40,000 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంఘర్షణ ప్రాంతాల నుంచి విపత్తు ప్రభావిత ప్రాంతాల వరకు అత్యంత మారుమూల, సవాలుతో కూడిన భూభాగాలలో కూడా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే స్టార్ లింక్‌కు దేశంలో ముందస్తు స్పెక్ట్రమ్ ఛార్జీలు ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్టార్‌లింక్ వంటి సేవలకు ఆర్థిక ప్రవేశ అడ్డంకిని సులభతరం చేసేలా ట్రాయ్ ఈ తరహా చర్యలు తీసుకుంది.

## కస్టమర్లకు ఆ బ్యాంకు శుభవార్త.. ఆ రెండు రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు

ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు తక్కువ వడ్డీ రేట్లతో రుణాలన అందిస్తున్నాయి. తాజాగా ప్రముఖ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆర్‌బీఐ రెపో రేటుపై నిర్ణయం తీసుకున్న తర్వాత కార్లు, హోమ్ లోన్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ వడ్డీ రేట్ల గురించి కీలక విషయాలను తెలుసుకుందాం.భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ రుణగ్రహీతలకు ఉపశమనం కల్పిస్తూ కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. తన రుణ రేట్లలో గణనీయమైన తగ్గింపును ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన తర్వాత బ్యాంక్ తన రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్)ను 50 బేసిస్ పాయింట్లు



(బీపీఎస్) తగ్గించింది. ఈ ఇటీవల తగ్గింపుతో రెపో రేటు ఆర్‌బీఐ బ్యాంకులకు ఇచ్చే వడ్డీ రేటు ఇప్పుడు 5.50 శాతంగా ఉంది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. కరోనా మహమ్మారి తర్వాత ఆర్‌బీఐ సవరించిన మూడో వడ్డీ రేటు ఇది. మే 2020, ఏప్రిల్ 2022 మధ్య ఆర్‌బీఐ రెపో రేటును 4 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. పీఎన్‌బీ ప్రకటించిన తగ్గింపు వడ్డీ రేట్లు జూన్ 9, 2025 నుంచి అమల్లోకి వస్తాయి. పీఎన్‌బీ తీసుకున్న నిర్ణయం కారణంగా ఈఎంఐలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. వడ్డీ రేట్ల తగ్గింపు పీఎన్‌బీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. సంవత్సరానికి 7.45 శాతం నుండి ప్రారంభమయ్యే గృహ రుణాలు, సంవత్సరానికి 7.80 శాతం నుంచి ప్రారంభమయ్యే వాహన రుణాలు వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. తక్కువ రుణ రేట్లు అంటే క్రెడిట్‌కు చౌకైన ప్రాప్యత, వినియోగదారులు రుణ వ్యవధిలో వడ్డీ చెల్లింపులపై ఎక్కువ ఆదా చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

సోమవారం,
జూన్ 09, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక







# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే -టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ప్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ప్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

# శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

## పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్

హైదరాబాద్, మే 9: శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

# నేను హీరోయిన్ అని మావారికి తెలీదు

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకోచ్చింది అమలాపాల్.



# సరదా.. సరదాగా సింగిల్

## ట్రియాంగిల్ లవ్ యూవీ..

శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పినట్లు చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సినిమా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాంటి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com